మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 30.03.2026 | సంపుటి : 01 | సంచిక : 83 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 30.03.2026 | Volume : 01 | Issue : 83 | Pages : 08 | Cost : 2/- |







మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 30.03.2026 | సంపుటి : 01 | సంచిక : 83 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 30.03.2026 | Volume : 01 | Issue : 83 | Pages : 08 | Cost : 2/- |

## గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, మార్చి 29:** గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వ హయాంలో దళితుల అణచివేత ఎక్కువ అయిందని కాంగ్రెస్ నేత, ఎంపి రాహుల్ గాంధీ విమర్శించారు. బిజెపి సంకుచితవాదంతో విద్వేషకర వాతావరణం నెలకొంది. దళితులు, ఆదివాసీ వర్గాలపై దాడులు , వారిపట్ల వివక్ష పెరుగుతోందని అన్నారు.

మిగతా3లో...

## భారత్‌కు మరో రెండు ఎల్‌పీజీ నౌకలు!



**న్యూఢిల్లీ,మార్చి 29:**దేశంలో ఇంధన భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఎల్పీజీ సరఫరా పెంపుపై దృష్టి సారించింది.భారతదేశంలో ఎల్పీజీ నిల్వలను పెంచే లక్ష్యంతో పెట్రోలియం ఉత్పత్తులను తరలిస్తున్న మరో రెండు ఇంధన నౌకలు హార్మూజ్ జలసంధి నుంచి బయలుదేరినట్లు సమాచారం. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా,

మిగతా3లో...

## ఇక భూతల పోరు?

**దళాలను మోహరిస్తున్న అమెరికా**

**చర్చలంటూనే ఇదేం పని ? : నిలదీసిన టెహ్రాన్**

**ఇరాన్ దాడిలో కీలక నిఘా విమానాన్ని కోల్పోయిన అగ్రరాజ్యం**



**వాషింగ్టన్,మార్చి 29:**ఇరాన్‌పై భీకర భూతల దాడులకు అమెరికా రం గం సిద్ధం చేసుకొంటోంది. ఇందులో భాగంగా ఆదివారం అమెరికాకు చెందిన అత్యంత శక్తివంతమైన యుద్ధనౌక యుఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియాకు చేరింది. అయితే ఇది ఏ ప్రాంతంలో ఉందనేది వెల్లడికాలేదు. ఈ యుద్ధ నౌకలో 2,500 మంది వరకూ మెరైన్ సైనికులు ఉన్నారు. ఇ ప్పటికే ఇక్కడున్న సైన్యంతో కలిపితే ఇప్పుడు ఇక్కడ అమెరికా నావికాదళం బలం 3,500కు చేరుకుంది. ఇక్కడికి అమెరికా మెరైన్స్ చేరుకున్న విషయాన్ని యుఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్ సోషల్ మీడియా ద్వారా ప్ర కటించింది. ఇక్కడికి చేరిన ట్రిపోలీ అధునాతన ఉభయచర దాడుల సామర్థ్యపు

మిగతా3లో...



## పుష్కరాల నిర్వహణకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీ

**అనువైన ప్రదేశాలను గుర్తించాలి : పుష్కర ఘాట్లు అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్, మార్చి 29:** గోదావరి పుష్కరాల నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీని నియమించాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ముఖ్యమంత్రి.. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రధాన ఆలయాలు , పుష్కర ఘాట్ల అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. 2027 జూన్‌లో గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాల్సిన పనులపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి

మిగతా3లో...

# భవిష్యత్ టిడిపిదే...

- కార్యకర్తలకు న్యాయబద్ధ సంపాదన
- ప్రతి ఎన్నికల్లోనూ మనమే గెలవాలి
- పార్టీ ఆవిర్భావ సభలో అధినేత చంద్రబాబు నాయుడు





**అమరావతి, మార్చి 29:** గతం, వర్తమానం, భవిష్యత్ టిడిపిదే అని ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ పుట్టుక నుంచి నేటి వరకు సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం, అన్నీ సంచలనమే అని చెప్పారు. టిడిపి 44వ ఆవిర్భావ సభ ఆ పార్టీ కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయం ముందు ఉన్న పార్టీ జెండాను సిఎం ఎగురవేశారు. అనంతరం అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడారు. విజయాలతో పాటు సంక్షోభాలు, సవాళ్లను కూడా టిడిపి చూసిం దన్నారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ప్రాణాలు పోగొట్టుకున్నారని వివరించారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేష్ చేసిన యువగళం పాదయాత్రను అడ్డుకుంటే కార్యకర్తల అండతో అడుగు ముందుకేశాడని చెప్పారు. 2019-24 మధ్య కాలంలో తనను కూడా జైల్లో పెట్టారని

మిగతా3లో...

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ




## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

**- గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన**



**హైదరాబాద్,మార్చి 29:** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన

మిగతా3లో...

# ఏ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదు

- పోషణ, పర్యవేక్షణ బిల్లు వారికి రక్షణ కవచం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ



**హైదరాబాద్, మార్చి 29:** రాష్ట్రంలో ఏ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలి పోకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. "తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారి తనం, పర్యవేక్షణ బిల్లు-2026" కు రాష్ట్ర శాసనసభ ఆదివారం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారనీ, పిల్లలు మాత్రం రెక్కలొచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదని అన్నారు. జీవితపు చరమాంకంలో వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కవచంగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. "మనిషులు బంధాలు... అనుబంధాలను మర్చిపోయి చివరికి పేగు బంధాలను కూడా విస్మరించారు. భౌతిక సుఖాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంపద కోసం పాకులాటల్లో మునిగిపోయారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం.తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సొసైటీ

మిగతా3లో...



## సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా...?

**హైదరాబాద్, మార్చి 29:** మాజీ మంత్రి హరీష్ రావు రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. నా బావమరిది, నా తమ్ముడిపై రేవంత్ ఆరోపణలు చేశారు. మీ తమ్ముడు చేసిన అవినీతి, నీ బావమరిది అమృత్ టెండర్లు, సింగరేణిలో అవినీతిపై కమిటీ వేసేందుకు నీవు సిద్ధమైతే, నేను సిద్ధమే అని హరీష్ రావు స్పష్టం చేశారు.హౌస్ కమిటీ వద్దు, సీబీసీఐడీ వద్దు, సిట్టింగ్ జడ్జితో విచారణకు రావడానికి దమ్ముందా అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి అంశం నుంచి డైవర్షన్ కోసం మా మీద బురద జల్లుతున్నారు.

మిగతా3లో...

## యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి



**న్యూఢిల్లీ, మార్చి 29:** పశ్చిమాసియాలో గత నెల రోజులుగా కొనసాగుతోన్న యుద్ధం ... ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లను సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు. 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. మోడి మాట్లాడుతూ ... ఈ మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కీలక ఘటనలు జరిగాయని అన్నారు. గతంలో కోవిడ్ కారణంగా ప్రపంచమంతా అనేక సమస్యలు ఎదుర్కొందని, దాని నుంచి బయటపడిన తర్వాత..

మిగతా3లో...

## పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం



**హైదరాబాద్, మార్చి 29:** పలు పద్దులకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఆదివారం శాసనసభలో విద్య, వైద్యం, రోడ్లు, భవనాలు, కార్మిక, ఉపాధి, అటవీ, పర్యావరణం, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖల పద్దులపై శాసనసభ చర్చించింది. పద్దులపై జరిగిన చర్చకు విద్య, వైద్యానికి సంబంధించి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు, భవనాలశాఖకు సంబంధించి శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మికశాఖ మంత్రి వివేక్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సమాధానమిచ్చారు. అనంతరం స్పీకర్ సభను సోమవారం ఉదయం

మిగతా3లో...

# భవిష్యత్ టిడిపిదే...

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లే వచ్చిందని చెప్పారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే ప్రజలే రోడ్డెక్కి ఉద్యమించారని, ఇదొక రికార్డు అని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమానికి నాంది పలికింది టిడిపి ప్రభుత్వాలే అని వెల్లడించారు. మహిళలకు నాడు స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్ దశాబ్దాల తర్వాత 33 శాతం రిజర్వేషన్‌కు అడుగులు పడడానికి కారణమయ్యిందని చెప్పారు. ఈసారి 50 శాతం సీట్లు పెరుగుతున్నాయని, 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని చెప్పారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకు ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇస్తామని పునరుద్ఘాటించారు. కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నామని విషయాన్ని ఎమ్మెల్యేలు, మంత్రులు బాగా అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యకర్తలను పట్టించుకోని వాళ్లు, ఇబ్బంది పెట్టే నాయకులు తమకు అవసరం లేదన్నారు. కష్టపడే కార్యకర్తలు, నేతలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే అని తెలిపారు. ప్రజలతో మమేకం కావాలని, సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తామని, న్యాయబద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. సామాజిక పెన్షన్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకారుల సేవలో, అన్నదాత సుఖీభవ, డిఎస్‌సి భర్తీ వంటి వాటిని అమలు చేశామన్నారు. ఈ ఏడాది కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, భవిష్యత్‌లోనూ పెంచబోమన్నారు. అమరావతిలో మొదటి ప్రారంభించిన పనులు 2028 ఆగస్టుకు పూర్తిచేసి ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని, ఇక మూడు ముక్కలాట లేదన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అదే అమరావతి అని వివరించారు. భవిష్యత్‌లో పోలవరాన్ని కూడా పూర్తిచేస్తామన్నారు. టిడిపి అభివృద్ధి రాజకీయాలు చేస్తోందని, వైసిపి చేసే తప్పుడు ప్రచారాలను పార్టీ తిప్పికొట్టాలని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండాలని, చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని తెలిపారు. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ ఎన్‌డిఎ గెలవాలని చెప్పారు. అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిన అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చంద్రబాబుతో అండమాన్ నికోబార్ టిడిపి అధ్యక్షులు మాణిక్య యాదవ్, తెలంగాణ నాయకుడు నర్సింహులు మాట్లాడారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సారి వేదికపై యువ నేతలకు పెద్దపీట వేశారు. వేదికపై కార్యకర్తలను, సభికుల్లో సీనియర్ నేతలను కూర్చొబెట్టారు. అనంతరం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో 60 నియోజకవర్గాలకు చెందిన సీనియర్ కార్యకర్తలతో కలిసి చంద్రబాబు, లోకేష్ భోజనం చేశారు.

# పుష్కరాల నిర్వహణకు టెక్నికల్ ఇంజనీర్ల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటించి 15 లేదా 20 రోజుల్లోగా నివేదికను అధికారుల కమిటీకి అందజేయాలన్నారు.ఇంజనీర్ల కమిటీ నివేదికను అధికారుల కమిటీ పరిశీలించి, పూర్తి అంచనాలతో నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి పంపాలని తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తరువాత ప్రణాళికలకు సంబంధించిన నివేదికపై క్యాబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. శాశ్వత, తాత్కాలిక పనులను ప్రాధాన్యతల వారీగా పూర్తి చేసేలా ప్రణాళికలు ఉండాలని నిర్దేశించారు. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం తలెత్తకుండా ప్రజా భవన్‌లో ప్రత్యేకంగా వార్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ప్రధాన దేవాలయాలు, పర్యాటక ప్రదేశాల్లో ఘాట్ల విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లు, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం అభివృద్ధి, ఆలయ విస్తరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై వారికి సీఎం పలు సూచనలు చేశారు.

# ఏ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదు

(మొదటి పేజీ తరువాయి)

బహిష్కరించాలి. కన్నవారిని చూసుకోలేనివాడు సమాజంలో బతకడానికి వీల్లేదు. తల్లిదండ్రుల పట్ల భక్తి లేని వారికి భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో ఆలోచన చేసి తీసుకువస్తున్నాం" అని సీఎం అన్నారు. చూపు లేని తల్లి దండ్రుల చివరి కోరిక అయిన పుణ్యక్షేత్ర దర్శనానికి కావిడిలో కూర్చోబెట్టుకుని తన భుజాలపై తీసుకెళ్లిన శ్రవణ కుమారుడు నేటి సమాజానికి ఆదర్శమన్నారు. రేమండ్స్ కంపెనీ చైర్మెన్, పద్మభూషణ్ అవార్డు గ్రహిత విజయ్ పథ్ సింఘానియా తాను సంపాదించిన రూ.1,000 కోట్ల ఆస్తిని కొడుకుకు ధారపోసి, అతను చేసిన ద్రోహంతో అనామికుడిగా తనువు చాలించారని ఆవేదన వ్యక్తం చేశారు. "పిల్లలకు సర్వస్వం ఇచ్చి తప్పు చేశాను. నేను చేసిన తప్పు ఏ తల్లిదండ్రులు చేయకూడదని ఆయన తన ఆత్మకథ "ఇన్ కంప్లీట్ లైఫ్"లో చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. శ్రవణ కుమారుడి గాథ అజరామరమైతే... వేల కోట్లు సంపాదించినా కన్న వారి ఆదరణలేక అనామకుడిగా కన్నుమూసిన విజయ్ పథ్ సింఘానియా ఉదంతం ఆధునిక సమాజపు చీకటి కోణాన్ని ఆవిష్కరించింది" అని సీఎం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులను కూడా ఈ చట్టం పరిధిలోకి తెచ్చామని పేర్కొన్నారు. కొడుకులతో పాటు ఉద్యోగం చేసే కూతుళ్లకు కూడా ఈ చట్టం వర్తిసుందన్నారు. కుటుంబం అంటే కొడుకైనా, కూతురైనా ఇద్దరూ సమానమేనన్నారు. ఆడబిడ్డలకు తల్లిదండ్రులపై ప్రేమ ఉన్నా... మెట్టినింటి బాధ్యతలతో ఏమీ చేయలేకపోతున్నారనే దృష్టితోనే చట్టాన్ని రూపొందించామని వివరించారు. ఈ చట్టంతో వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించేందుకు బలమైన ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. చట్టం తమ ఇంటి మెట్టెక్కకుండానే కన్న వారిని పిల్లలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లు సామాజిక పరివర్తన క్రమంలో మైలురాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ అన్నారు. ఈ బిల్లును సభ్యులందరూ ఎకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. అనంతరం బిల్లుకు బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు మద్దతు తెలపడంతో సభ ఏక గ్రీవంగా ఆమోదించింది.

**పరిహారం పెంచడం సాధ్యం కాదు**

వృద్ధుల పోషణ, పర్యవేక్షణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయల్ శంకర్, జాఫర్ హుస్సేన్, ఆదినారాయణ చేసిన సవరణలు, ప్రతిపాదనలపై ఈ సందర్భంగా సీఎం వివరణ ఇచ్చారు. వద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందనీ, ఆ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదన్నారు. కేంద్రం చేసిన చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ కొత్త చట్టం ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాఖ్యానించారు. అయితే మన అభిప్రాయాలను, ఆలోచనలను సభ ద్వారా కేంద్రానికి విన్నవిద్దామని సీఎం పేర్కొన్నారు.

# పలు పద్దులకు అసెంబ్లీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

10 గంటలకు వాయిదా వేశారు.అంతకు ముందు జరిగిన చర్చలో ఎంఐఎం శాసనసభ్యులు మహ్మద్ పాషాఖాద్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, బీజేపీ సభ్యులు కాటెపల్లి వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ సభ్యురాలు డాక్టర్ రాగమయి, కాంగ్రెస్ సభ్యులు బి.మనోహర్ రెడ్డి, బీజేపీ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యులు ఆది శ్రీనివాస్, సీపీఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు.కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మంత్రులు మంజూరు నిస్తున్నా క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదని విమర్శి ంచారు. మంత్రుల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. విద్యకు బడ్జెట్ పెంచాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీ చేయకుండా ఉన్నత విద్య బలోపేతం కాదని తెలిపారు. రోడ్డెక్కుతున్న కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీఈవోలుగా ఇతర శాఖల వారిని నియమించొద్దని సూచించారు. అసంఘటితరంగ కార్మికుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏజెన్సీల దోపిడీ నుంచి కాపాడాలన్నారు. సింగరేణిలో కనీస వేతనాల సమస్యను పరిష్కరించాలనీ, ఆర్టీసీలో యూనియన్లను పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మంత్రి వివేక్ సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లపై రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తుంది. ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు సూచన బాగుందనీ, అసంఘటితరంగ కార్మికులకు లబ్ది జరిగేలా ఆలోచిస్తామని మాటిచ్చారు. గిగ్ వర్కర్ల సంక్షేమానికి సంబంధించిన బిల్లును శాసనసభలో సోమవారం ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటాను కాపాడుకుంటూ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య, ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసేందుకు తీసుకున్న, తీసుకుంటున్న చర్యలను వివరించారు. వైద్యారోగ్యశాఖలో సిబ్బంది కొరత లేకుండా నియామకాలు చేపడుతున్నట్టు తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత 10 ఏండ్లలో నిర్లక్ష్యం చేసిన అటవీ, దేవాదాయశాఖలను గాడిలో పెడుతున్నామని చెప్పారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి అరుదైన గుర్తింపు

**న్యూఢిల్లీ,మార్చి 29:**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు మరో అరుదైన ఘనత సాధించారు. దేశంలో పవర్‌ఫుల్ ఇండియన్స్ (శక్తిమంతమైన భారతీయులు) జాబితాలో ఆయన చోటు సంపాదించారు. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకటించిన వంద మంది శక్తివంతమైన భారతీయుల జాబితాలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు 90వ స్థానాన్ని పొందారు. మోదీ ప్రస్తుత కేబినెట్‌లో అత్యంత పిన్న వయస్కుడు అయిన కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు. గతేడాది 2025 అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా (AI 171) విమాన ప్రమాదం.. అలాగే ఇండిగో విమానయాన సంక్షోభాలను పౌర విమానయాన శాఖ మంత్రిగా ఆయన సమర్థవంతంగా ఎదుర్కొన్నారు.అదే విధంగా దేశీయ ఏరోస్పేస్ తయారీ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, విమాన ప్రయాణాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు. లోక్‌సభ సభ్యుడిగానే కాకుండా కేంద్ర మంత్రిగా పార్లమెంటులో బలమైన ప్రాంతీయ గళాన్ని ఆయన తనదైన శైలిలో వినిపిస్తున్నారు. అలాగే పలు సామాజిక అంశాలపై నిరంతరంగా ఆయన పోరాటం చేస్తున్నారు. రాజకీయాల్లోకి రాక ముందు రామ్మోహన్ నాయుడు మంచి ఫొటోగ్రాఫర్ కూడా. నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో 38 ఏళ్ల అత్యంత పిన్న వయస్కుడైన కేంద్ర మంత్రుల్లో ఒకరిగా రామ్మోహన్ నాయుడు గుర్తింపు పొందారు.



# గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్‌కు చెందిన దళితులు, ఆదివాసీలతో తాను ఇటీవల మాట్లాడినప్పుడు, వారి సాధకబాధకాలు తెలిసివచ్చాయని ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. వారి సాధకబాధకాలను తెలియచేయాల్సిన కనీస బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు.2016 ఉన్నా దారుణ ఉదంతం బాధితుల పట్ల తాము పూర్తిగా సంఘీభావం వ్యక్తం చేస్తున్నామని, వారికి పూర్తి స్థాయి న్యాయం జరిగే వరకూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తనను కలిసిన బాధితులలో ఉన్న దళితులు కూడా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. గుజరాత్ దళితులతో తాను మాట్లాడినప్పుడు వారి కష్టాలు నష్టాల గురించి ఎంతో అవగావహన కల్గింది. ఆందోళన కల్గించాయని రాహుల్ తెలిపారు. వారికి న్యాయం కోసం మరింతగా స్పందించాల్సిన అవసరం ఉందనే అంశాన్ని గుర్తించానని పేర్కొన్నారు.

# ఇక భూతల పోరు?

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధనౌకగా పేరొందింది. అంతకు ముందు చైనాకు సవాలు విసురుతూ కొంతకాలం జపాన్ తీరంలో మొహరించుకుని ఉంది.అతి కొద్దిరోజుల్లోనే పశ్చిమాసియాకు అత్యంత సుశిక్షితులైన పదివేల మంది వివిధ స్థాయిల సైనికులను పంపిస్తుందని ట్రంప్ ఇటీవల తెలిపారు. చర్చల్లో పురోగతి ఉందని చెపుతూనే ఇరాన్‌పై ఇకపై దాడి తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరిస్తూ వస్తున్నారు. గత 20 సంవత్సరాలలో ఎప్పుడూ లేని విధంగా అమెరికా సేనలు ఇప్పుడు అత్యధిక సంఖ్యలో పశ్చిమాసియాకు చేరాయి. ఇంతవరకూ వైమానిక,క్షిపణుల దాడులలో ఇరాన్ సైన్యం ఎప్పటికప్పుడు శక్తివంతంగా ఉండటం, మరో వైపు అమెరికా సైనిక స్థావరాల ఉన్నాయనే కారణంతో అత్యంత కీలకమైన గల్ఫ్ దేశాలను దెబ్బతీస్తూ ఉండటంతో వెంటనే తీవ్ర కార్యాచరణలో భాగంగా ట్రంప్ ఆదేశాలతోనే భూతలపోరుకు అమెరికా సేనలు సిద్ధం అయినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో ఇప్పుడున్న బలగాలతోనే ఇరాన్ లోని అత్యంత కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాల్లోకి ఇరాన్ సైనికులు చేరుకుని దాడులకు ,స్వాధీనప్రక్రియకు దిగుతారని వెల్లడైంది. అయితే తక్షణ రీతిలో భూతల దాడులకు అమెరికా దిగుతుందా? లేక మరింత అదును కోసం వేచి చూస్తుందా? అనే విషయంపై స్పష్టత రాలేదు.అమెరికా సేనలొస్తే తగులబెట్టేస్తాం శవపేటికలే భూతల దాడుల హెచ్చరికలపై ఇరాన్ స్పీకర్ స్పందన అమెరికా భూతల దాడులకు సిద్ధం అవుతుందనే వార్తలపై ఇరాన్ స్పీకర్ మెహమ్మద్ బఘెర్ ఖాలిబాఫ్ తీవ్రంగా స్పందించారు. అమెరిక సేనలు ఇరాన్ నేలపైకి వచ్చే ఘడియల కోసం చూస్తున్నాం. వారు చేరుకోగానే మా మంటల్లో వారు మాడిపోవల్సిందే. వారినే కాకుండా వారి ప్రాంతీయ స్థాయి వాటాదార్లను కూడా తగు విధంగా శిక్షిస్తామని ఆయన ఘాటైన పదజాలంతో మండిపడ్డారు. అమెరికాకు ధైర్యముంటే ఇరాన్‌పై పదాతిదళ దాడులకు దిగమనండి చూద్దాం అని సవాలు విసిరారు. వారు ఇక్కడికి వస్తే తమ ప్రతీకారం ఎంతతీవ్రంగా ఉంటుందనేది వారికే కాకుండా వారి మిత్ర దేశాల వారికి కూడా తెలిసివస్తుందన్నారు. ఇక అమెరికా నుంచి వెలువడుతున్న చర్చల ప్రతిపాదన గురించి మాట్లాడుతూ వారి షరతులకు తలొగ్గేది లేదన్నారు. అమెరికా నుంచి 15 అంశాల ఫార్మూలా అందింది.

# భారత్‌కు మరో రెండు ఎల్‌పీజీ నౌకలు!

(మొదటి పేజీ తరువాయి)

ఈ నౌకలకు భారత నౌకాదళ యుద్ధనౌకలు భద్రత కల్పిస్తున్నాయి.దేశంలో ఇంధన అవసరాలను సమృద్ధిగా తీర్చేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే మూడు ఎల్పీజీ నౌకలు భారత్‌కు చేరుకోగా, త్వరలో మరికొన్ని నౌకలు కూడా రానున్నాయని అధికారులు తెలిపారు. ఈ చర్యలతో దేశంలో ఇంధన సరఫరా అంతరాయం లేకుండా కొనసాగుతుందని భావిస్తున్నారు.

# మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

(మొదటి పేజీ తరువాయి)

రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

**అమరావతి : మార్చి 29:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను , బదిలీ చేసింది. ఏపీఈడీబీ సీఈవోగా సగిలి షణ్మోహన్‌ను నియమించింది. ఏపీఐఐసీ ఎండీగా ఎఎస్ దినేష్‌కుమార్ , గుంటూరు జిల్లా కలెక్టర్‌గా సాయికాంత్ వర్మను ,విశాఖ జిల్లా కలెక్టర్‌గా అభిషిక్త్ కిషోర్‌ను నియమించింది. కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఎంఎన్ హరేంధిర ప్రసాద్, అల్లూరి జిల్లా కలెక్టర్‌గా టి.నిశాంతిని, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా తమీమ్ అన్సారియాను కూటమి ప్రభుత్వం నియమించింది .

# సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా...?

(మొదటి పేజీ తరువాయి)

మీరు ఎటువంటి తప్పు చేయకుంటే, విచారణకు రావాలని సవాల్ విసిరారు.మీ నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల టెండర్లు పొంగులేటికే ఇచ్చావు. అలాగే, నీ కలల ప్రాజెక్ట్ మూసీ పునరుద్ధరణ మంత్రి పొంగులేటికి ఇచ్చారు. అందుకే పొంగులేటిని కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నావని విమర్శించారు. 20 స్కామ్‌లపై విచారణకు మేము లేఖ రాశాం. సీఎం రేవంత్‌కు దమ్ముంటే వాటిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# యుద్ధం సవాళ్ల వేళ ... తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : ప్రధాని మోడి

(మొదటి పేజీ తరువాయి)

దేశాల మధ్య కొనసాగుతోన్న యుద్ధాలు పరిస్థితులను మార్చేశాయని తెలిపారు. ప్రస్తుతం అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతోన్న యుద్ధం గురించి మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులకు సాయం అందిస్తున్న ఆయా ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంధన సరఫరాకు కీలకమైన ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సంక్షోభం తలెత్తిందని వివరించారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజలందరూ ఐక్యతతో ఉండాలని మోడి పిలుపునిచ్చారు. తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని కోరారు. సంక్షోభాన్ని రాజకీయం చేస్తున్నవారిని మోడి హెచ్చరించారు. తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని.. ఇది 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన విషయమని అన్నారు. ఇక్కడ స్వార్థపూరిత రాజకీయాలకు తావు లేదని చెప్పారు. తప్పుడు ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం చేసే ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని ప్రధాని మోడి విజ్ఞప్తి చేశారు.

## రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 29:** కేరళ అసెంబ్లీ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా..రేపు అదూర్ నియోజకవర్గానికి ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విచ్చేస్తున్నారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు.. ఏఐసీసీ కార్యదర్శులు బీఎం సంతోష్ , సజారితా, ఎంపీ ఆంటోనీ, రాష్ట్ర ముఖ్య నాయకులు మరియు ఉన్నతాధికారులతో కలిసి అదూర్ నియోజకవర్గ ఏఐసీసీ పరిశీలకులు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సభా స్థలాన్ని మరియు ఏర్పాట్లను పరిశీలించారు..సభకు విచ్చేసే కార్యకర్తలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, భారీ సంఖ్యలో జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు..

## ముఖ్యకార్యకర్తల సమావేశం

- బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యసములో



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 29** పెద్దపల్లి పట్టణంలో దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పెద్దపల్లి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం ఈరోజు నిర్వహించబడింది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు మరియు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మరింత చేరువ కావాలని, పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అక్రమాలను ఆయన తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా మట్టి మాఫియా, ఇసుక మాఫియా వంటి అంశాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని నాయకులకు సూచించారు.స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో కేవలం అబద్ధపు హామీలు ఇస్తున్నారని, వాస్తవంగా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి అంశంలో ప్రజలకు తెలియజేయడం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజకుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ కౌన్సిలర్ పెంచల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, ఖదీర్ ఖాన్, రేవల్లి స్వామి, మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## అక్షరాస్యత పెంచడమే ఉల్లాస్ విద్య యోజన లక్ష్యం





**రాయికల్:మార్చి 29(ప్రజావాణి) :** స్వశక్తి స్వయం సంఘాల సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ విద్య యోజన ముఖ్య ఉద్దేశ్యమని ఐకెపి ఏపిఎం నరహరి అన్నారు. ఆదివారం రాయికల్ మండల వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు చదవడం, రాయడంపై ఆయా గ్రామాల సర్పంచులు,ఐకెపి సిబ్బంది ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉల్లాస్ విద్య యోజన కార్యక్రమాన్ని రూపొందించిందని,నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్) ద్వారా పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు, ఐకెపి సిబ్బంది, స్వయం సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ,ఆర్థికంగా వెనుకబడిన చిన్నారులకు అన్నదానం







**శేరిలింగంపల్లి,మార్చి 29(మన సమగ్ర ప్రజావాణి): -** మాధాపూర్‌లోని కాకతీయ హిల్స్ ప్రాంతంలో,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రవెల్ల కార్తికేయన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐడియల్ కిచెన్ అవుట్‌డోర్ డైనింగ్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన చిన్నారులకు ఆహారం అందించడంతో పాటు స్కూల్ బ్యాగులు,పుస్తకాలు కూడా పంపిణీ చేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించారు.ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ,చిన్నారుల ఆనందమే నిజమైన ఆనందం.వారికి ఆహారం మాత్రమే కాదు,విద్య కూడా ఎంతో ముఖ్యం.సమాజంలో వెనుకబడిన పిల్లలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత,అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆనందంగా పాల్గొని భోజనం స్వీకరించి, అందించిన బహుమతులను సంతోషంగా స్వీకరించారు.

## వికారాబాద్ ప్రజలకు ముఖ్య గమనిక..

- వికారాబాద్ టౌన్,సి ఐ రఘుకుమార్





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చ్29:** వికారాబాద్ లోకల్ నుండి పిఎస్ కి వచ్చే రోడ్లో ఉన్నటువంటి రైల్వే గేట్ దగ్గర రైలు వచ్చే సమయంలో గేట్ వేయడంతో వెహికల్స్ ట్రాఫిక్ జామ్ అయ్యి ట్రైన్ వెళ్లిపోయిన తర్వాత ట్రాఫిక్ క్లియర్ కావడం కోసం చాలా సమయం పడటానికి గమనించి అక్కడ బొల్లార్డ్స్ ఏర్పాటు చేసి సీసీ కెమెరా మరియు మైక్ పెట్టించి దాని యొక్క కనెక్షన్ ని పిఎస్ లో పెట్టి ఇక్కడ నుండి అనౌన్స్మెంట్ చేస్తే అక్కడ ట్రాఫిక్ క్లియర్ అయ్యేవిధంగా సిస్టం ఏర్పాటు చేయడం జరిగింది దయచేసి ఎవరు కూడా ట్రైన్ వచ్చిన సమయంలో బొల్లార్డ్స్ ఓవర్టేక్ చేసి ట్రాఫిక్ జామ్ చేయొద్దు అలా చేసిన వారికి పిఎస్ నుండే చాలాన్ జనరేట్ చేయబడుతుంది

# కూనవరం మండలం ముల్లూరు గ్రామంలో 44వ ఆవిర్భవ దినోత్సవం

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి 29:** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూటూరు గ్రామపంచాయతీ ముల్లూరు గ్రామంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 వసంతాలు పూర్తిచేసుకుని 44 వసంతాలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ముల్లూరు గ్రామంలోని తెలుగు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని 44 వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 1982 లో నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే అధికారాన్ని జయించి పేద ప్రజల కోసం రెండు రూపాయలు కిలో బియ్యం వృద్ధాప్య పెన్షన్ మహిళకు సమాన వాటా రాష్ట్రంలోని మండల వ్యవస్థ పంచాయతీ వ్యవస్థ తీసుకొచ్చి పేద ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు మన స్వర్గీయ నందమూరి రామారావు అన్నారు అలాగే అదే నాయకత్వంలో మన నారా చంద్రబాబు నాయుడు గారు ఈరోజు పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు పెట్టి 70 రూపాయలు ఉన్న పెన్షన్ ఈరోజు నాలుగువేల రూపాయలకు తీసుకువచ్చిన నాయకుడు మన చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు పెట్టి పేద ప్రజల గుండెల్లో



నిలిచిన ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం సూపర్ సిక్స్ పథకాలు పెట్టి వృద్ధులకు పెన్షన్ మహిళలకు ఈ ఫ్రీ బస్సు నిరుద్యోగులకు మెగా డీఎస్సీ మహిళకు వంట గ్యాస్ ఫ్రీ అన్నదాత సుఖీభవ అనేక సంక్షేమలు అమలు చేస్తూ ముందుకెళ్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని మన రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ప్రజలకు ఎన్నో సేవలు చేస్తూ ఎక్కడ సమస్య ఉన్న నేనున్నానంటూ ముందుకు సాగుతున్న మన ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి అని నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో కూనవరం మండల కోశాధికారి



సోమక సత్యనారాయణ మండల తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి పొంగల కన్నారావు గ్రామ అధ్యక్షులు సోడే నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శి శీలం సుబ్బారావు సొసైటీ డైరెక్టర్ సేలం సత్యం ఉపాధ్యక్షులు సేలం రాజేంద్రప్రసాద్ సీనియర్ నాయకులు శీలం కన్నయ్య శీలం నాగేశ్వరావు చిందిరాల సత్యనారాయణ తాళ్ల సత్యనారాయణ సేలం సంకురు సార్లంక విజయ్ కుమార్ సిరాసాని విజయకుమార్ అచ్చ యోగి సేలం నాగచైతన్య సేలం రమేష్ సేలం బ్రహ్మయ్య పొన్నాల సత్యనారాయణ పొన్నాల శ్రీనివాసరావు అచ్చ రామకృష్ణ మహిళలు శ్రీధర్ స్వర్ణలత సోమక తిరుపతమ్మ తాళ్ల సరోజిని శిరసాని జయలక్ష్మి అచ్చచిన్నక్క నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఇందిరా నగర్‌లో తమిళ సంప్రదాయానికి ప్రతీకగా మారియమ్మన్ మావువిలక్ తిరువిలా

- **దుర్గమ్మ పోచమ్మ ఆలయాల్లో మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధల వేడుకలు**

**శేరిలింగంపల్లి,మార్చు 29(మన సమగ్ర ప్రజావాణి):-** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్‌లో దుర్గమ్మ, పోచమ్మ ఆలయాల వార్షిక మారియమ్మన్ మావువిలక్ తిరువిలా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా ఇందిరా నగర్‌లో నివసిస్తున్న తమిళ ప్రజలు తమ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవడం విశేషం.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు వారికి ఉత్సవ నిర్వాహకులు పూలమాలలు,సాలువలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం పూజారుల ఆధ్వర్యంలో దుర్గమ్మ, పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి,నారికేళ నైవేద్యాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దుర్గామాత,పోచమ్మ దేవతల ఆశీస్సులతో ఇందిరా నగర్ బస్తీ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలి. అమ్మ వారి కటాక్షం ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకుంటున్నాం



అని అన్నారు.ఉత్సవ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పండుగ విశేషాలను వివరించారు. తమిళనాడులో ప్రత్యేకంగా జరుపుకునే మారియమ్మన్ మావువిలక్ తిరువిలా, తెలంగాణలో జరుపుకునే బోనాల పండుగలతో సమానమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగినదని తెలిపారు.మారియమ్మన్ అంటే గ్రామ దేవత (పోచమ్మ)మావువిలక్" అంటే పిండితో తయారు చేసే దీపం తిరువిలా అంటే ఉత్సవం అని అర్థమని వివరించారు ప్రతి సంవత్సరం పాల్గుణం లేదా చైత్రమాసంలో ఈ ఉత్సవాలు నిర్వహించబడతాయని చెప్పారు.ఈ పండుగలో ముఖ్యంగా మహిళలు భక్తిశ్రద్ధలతో తయారు చేసే పిండిదీపాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి.ఇవే అమ్మవారికి ప్రత్యేక నైవేద్యంగా సమర్పిస్తారు.అదేవిధంగా చైత్రమాసంలో ఉన్న ఎండల తీవ్రత నుంచి రక్షణ కలగాలని కోరుతూ కొంతమంది భక్తులు రాగి పిండితో తయారు చేసిన రాగిజావను నైవేద్యంగా సమర్పించడం ఈ ఉత్సవానికి ప్రత్యేకతగా నిలుస్తుంది.ఉత్సవ ముఖ్య నిర్వాహకులు మురుగానందన్ మాట్లాడుతూ,ఈ వేడుకలు మూడు రోజుల పాటు ఘనంగా కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రథమ పూజారి వెంకటేష్, ముఖ్య నిర్వాహకులు మురుగానందన్, భరత్,రాజ్‌కుమార్,కృష్ణమూర్తి,గోపి,చిన్న,యాదగిరి,సాయి కుమార్, సిద్ధార్థ,శివప్రసాద్, రాము, విజయ్, సూర్య,నవీన్, విజయ్,చరణ్,ఉమాకాంత్,విజయ్‌కాంత్,తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ లోక్ అదాలత్‌లో రికార్డు స్థాయిలో కేసుల పరిష్కారం..

- **వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్**

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చ్29:** జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్(28.03.2026)న విజయవంతమైందని, గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఒక ప్రకటనలో వెల్లడించారు.జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పరిధిలో పోలీసులు, న్యాయ శాఖ సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె కొనియాడారు.?ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా మొత్తం 3195 కేసులు పరిష్కారం కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇందులో ముఖ్యంగా 441ఫ్ఐర్ కేసులు,2694 (డీడీ)కేసులు, మరియు 60 ఈ-పెట్టి కేసులు పరిష్కరించబడ్డాయని వివరించారు.ఈ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల మధ్య రాజీ కుదిర్చి,ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని,తద్వారా సామాన్య ప్రజలకు సమయం మరియు ఖర్చు ఆదా అయ్యాయని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.సబ్-డివిజన్ల వారీగా చూస్తే,



తాండూరు సబ్-డివిజన్ అత్యధికంగా 1686 కేసులను పరిష్కరించి ప్రథమ స్థానంలో నిలవగా,పరిగి సబ్-డివిజన్ 846 కేసులు,వికారాబాద్ సబ్-డివిజన్ 631కేసులను పరిష్కరించాయని ఎస్పీ గణాంకాలను వివరించారు.ఒక్క రోజే జిల్లా వ్యాప్తంగా 157ఫ్ఐర్ కేసులను పరిష్కరించి లక్ష్యానికి మించి ఫలితాలను సాధించామని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి,జిల్లాలో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించి ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించాలని అధికారులను కోరారు.చట్టపరమైన చిక్కుల నుంచి ప్రజలు విముక్తి పొందేందుకు లోక్ అదాలత్ ఒక మంచి వేదిక అని,దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ స్నేహ మెహ్రా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.?ఇంతటి భారీ స్థాయిలో కేసుల పరిష్కారానికి కృషి చేసిన అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డీసీర్ బి డీఎస్పీ జానయ్య,వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య,పరిగి డీఎస్పీ శ్రీనివాస్,జిల్లా లోని సీఐలు,ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం..

- **వాహనదారుల భద్రతే ప్రధాన లక్ష్యం**
- **వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,**

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా మార్చ్29:** తెలంగాణ రాష్ట్ర డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన"అరైవ్ అలైవ్"కార్యక్రమంలో భాగంగా,వికారాబాద్ జిల్లా మోమిన్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏజేఆర్ గార్డెన్స్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,శిబిరాన్ని ప్రారంభించి,వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని తెలిపారు.ముఖ్యంగా వాహనం నడిపే సమయంలో స్పష్టమైన కంటి చూపు ఉండటం అత్యంత అవసరమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి





తీస్తుందని హెచ్చరించారు.డీజీపీ మార్గదర్శకత్వంలో "అరైవ్ అలైవ్"కార్యక్రమం మూడవ విడతలో భాగంగా జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ ఉచిత వైద్యశిబిరంలో నిపుణులైన వైద్యులు వాహనదారులకు కంటి పరీక్షలు నిర్వహించి,దృష్టి లోపాలు ఉన్నవారిని గుర్తించారు.అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకట్,ధరూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘు రాములు,ఎంవిఐ శ్రీ లక్ష్మి,మోమిన్ పేట్ సర్పంచ్ సంధ్య,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు,స్థానిక ప్రజలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కూనవరం లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం: అణగారిన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారకరామారావు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మార్చి 29** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న తెలుగుదేశం పార్టీ తన 43 సంవత్సరాల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని 44వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించబడుతున్నాయి. ఈ క్రమంలో పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం లోని కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగింది. మొదటగా పార్టీ జెండాను ఎగురవేసి, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు ఎన్టీఆర్ గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన బడుగు, బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, వృద్ధాప్య పింఛన్లు వంటి పథకాలు పేదలకు పెద్ద ఉపశమనంగా మారాయని గుర్తుచేశారు. అలాగే పటేల్–పట్వారీ వ్యవస్థ రద్దు చేసి మండల వ్యవస్థ పంచాయతీ వ్యవస్థ తీసుకొచ్చి న ద్వారా గ్రామీణ ప్రజలకు న్యాయం జరిగిందని చెప్పారు. ఎన్టీఆర్ గారి దూరదృష్టి, సంకల్పం వల్లే సంక్షేమ పరిపాలనకు కొత్త నిర్వచనం ఏర్పడిందని నాయకులు అభిప్రాయపడ్డారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత వహించాలనే ఆలోచనను ఆయన ప్రజల్లో నాటారని తెలిపారు. కూడు, గుడ్డ వంటి ప్రాథమిక అవసరాలపై దృష్టి సారించి పేదల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడిగా ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్




ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. పార్టీ స్థాపకుని సిద్ధాంతాలను అనుసరిస్తూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మొత్తంగా, టీడీపీ ఆవిర్భావ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, పార్టీ సిద్ధాంతాలు, సేవా దృక్పథాన్ని గుర్తు చేసే సందర్భంగా నిలిచింది. అణగారిన వర్గాల కోసం ఏర్పడిన




ఈ పార్టీ భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని నాయకులు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వర రావు మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకాపరమేశ్వరి మండల మాజీ అధ్యక్షులు గడేసుల ప్రేమచందు మండల కోశాధికారి. సోమకసత్యనారాణ మండల మహిళా అధ్యక్షురాలు సోడా ధనలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని మండల సెక్రెటరీ నాచుపల్లి వెంకటేష్ బీసీ సెల్ అధ్యక్షులు ముప్పనబోయిన నాగరాజు స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సోడే మధుసూదన్ రావు క్లస్టర్ ఇన్చార్జి మోసం రాము కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి మాజీ సర్పంచి కట్టం సునీత సీనియర్ నాయకులు శ్రీమంతుల సతీష్ కుమార్ నోముల సత్యనారాయణ శివయ్య కారం రత్తయ్య కొక్కిరేణి ఆదినారాయణ సోడా రమేష్ చింతం సాయి కోప్షన్ సభ్యులు షరీఫ్ మండలయూత్ అధ్యక్షులు ఎల్లంకి వెంకన్న యూనిటీ ఇన్చాజి దాసరి నాగేశ్వరరావు యూనిట్ ఇన్చర్జి చెలికానీ వెంకటలక్ష్మి బూత్ ఇన్చార్జి బోడ వెంకటేశ్వర్ల ఉప సర్పంచ్ సాయిల బుచ్చిరాజు బూతు ఇన్చార్జి ఎడ్ల రాంబాబు ఎడ్ల వెంకటేశ్వర్లు గాదేనారాయణ గ్యాస్ శీను వరక శ్యాము సేలం సతీష్, శ్రీహరి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ సంఘం ఆధ్వర్యంలో

- ఆత్మీయ సన్మాన కార్యక్రమం.



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 29** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రెడ్డి ఫంక్షన్ హాల్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ ప్రజా ప్రతినిధులకు, గౌడ జర్నలిస్టులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు గౌడ సంఘం ప్రతికగా 2025–26 సంవత్సరంలో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాలు నిర్వహించి ప్రజా ప్రతినిధులను, జర్నలిస్టులను, ఘనంగా సత్కరించుకున్నారు అనంతరం పెద్దపల్లి గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ...గౌడ సంఘం అంటేనే కష్టాన్ని నమ్ముకుని ప్రతి ఒక్కరికి సహాయం చేయడంలో ముందుండే మన సంఘం నివేదిత సంఘాలుగా విడిపోయి మనం ఐక్యమత్య లోపం వల్ల మనము ఈరోజు మనకు నష్టం జరుగుతుందని మనమంతా ఐకమత్యంగా ఒకే సంఘం గా ఉండి గౌడ కులస్తులందరికీ న్యాయం జరిగేలా మనం ముందుండి నడిపియాలని ఆర్థికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే మన అస్తిస్తాన్ని మనం కాపాడుకుంటాం కాబట్టి మనం మన పిల్లలందరినీ ఉన్నతంగా చదివిస్తూ నాయకుడిగా తయారు చేస్తూ మన ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం నాయకులు గౌడ సర్పంచులు ఉప సర్పంచులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు గౌడ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాల్గొన్నారు..

# అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక..

- హస్లాతండ సర్పంచ్ కు కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించిన పటేల్ రమేష్ రెడ్డి..

**ప్రజావాణి మార్చి 29,సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్లో చేరుతున్నారని రాష్ట్ర టూ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్రెడ్డి అన్నారు. ఆత్మకూర్. ఎస్ మండలం హస్లాతండ గ్రామ



బీఆర్ఎస్ సర్పంచ్ వాంకుడోతు బుజ్జమ్మతో పాటు ఉప సర్పంచ్ రావత్ జీవన్, వార్డు సభ్యులు వాంకుడోతు శ్రీరాములు, గోపాల్రెడ్డి, మల్లారెడ్డి, హరి, దేవ్, మంగ్యానాయక్, భిక్షంలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని దీంతో పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు మహిళలు మహలక్ష్మి పథకాలను తెచ్చాడన్నారు. బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుండన భవిష్యత్లో మరోసారి రేవంత్రెడ్డిని ఆదరించి అధికారంలోకి తేవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామాభివృద్ధికి కావాల్సిన సహయ సహకారాన్ని అందిస్తానని అన్నాడు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్ గౌడ్, ధర్మానాయక్, లింగానాయక్ తదితరులు ఉన్నాడు.

# మునుగోడు ప్రాంతాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎడారిగా మారుస్తున్నాడు

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) చండూరు మార్చి 29** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు పట్టణంలో నిర్వహించిన విస్తృత స్థాయి విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఇరిగేషన్ సమస్యలు ప్రభుత్వ విధానాలు స్థానిక ఎమ్మెల్యే మొండి వైఖరి వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా తీవ్రంగా స్పందించారుఈ సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు మునుగోడు ప్రాంత భవిష్యత్తు ముఖ్యంగా రైతాంగ జీవనాధారంపై ఉన్న ప్రమాదాలను స్పష్టంగా ప్రతిబింబించాయి ముఖ్యంగా మునుగోడు ప్రాంత రైతుల జీవనాధారమైన శివన్నగూడెం రిజర్వాయర్‌కు సంబంధించిన నీటి పంపిణీ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి డిండి ప్రాజెక్టు మార్గంగా మునుగోడు ప్రాంతానికి నీరు చేరి అక్కడి రైతులకు సాగునీటి ప్రధాన వనరుగా నిలుస్తుందని ఈ వ్యవస్థలో చిన్న మార్పులు కూడా రైతుల జీవితాలను పూర్తిగా ప్రభావితం చేసే స్థాయిలో ఉంటాయని ఆయన వివరించారు ప్రస్తుతం ప్రభుత్వం ప్రాజెక్టు ఎత్తును 440 మీటర్లకు పెంచడం ద్వారా సహజంగా శివన్నగూడెం రిజర్వాయర్‌కు చేరే నీటి పరిమాణం గణనీయంగా తగ్గిపోతుందని తెలిపారు ఈ మార్పు వల్ల కేవలం 0.5 టీఎంసీల వరకు మాత్రమే నీరు అది కూడా కేవలం రెండు నెలలపాటు మాత్రమే అందే పరిస్థితి ఏర్పడుతుం దని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఇది మునుగోడు



నియోజకవర్గం రైతులకు తీవ్రమైన నష్టాన్ని కలిగించే నిర్ణయమని దీని వల్ల సాగు భూములు ఎండిపోవడం రైతులు ఆర్థికంగా దెబ్బతినడం ఖాయం అని పేర్కొన్నారు ఇక మొదట నిర్ణయించిన 436 మీటర్ల ఎత్తును కొనసాగిస్తే శివన్నగూడెం రిజర్వాయర్‌కు కనీసం 2 టీఎంసీల వరకు నీరు అందే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు అంటే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కేవలం సాంకేతిక మార్పు మాత్రమే కాకుండా మునుగోడు రైతుల భవిష్యత్తును ప్రభావితం చేసే రాజకీయ నిర్ణయమని ఆయన తీవ్రంగా విమర్శించారు ఈ సందర్భంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న ఈ కీలక సమయంలో కూడా ఇలాంటి అత్యంత ముఖ్యమైన అంశాన్ని లేవనెత్తకపోవడం ప్రభుత్వ దృష్టికి తీసుకురాకపోవడం ప్రజల పట్ల బాధ్యత లేకపోవడాన్ని సూచిస్తుందని అన్నారు ప్రజలు ఇచ్చిన అధికారం నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని కానీ ఆయన మాత్రం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఎమ్మెల్యేకు ప్రజా సమస్యల కంటే పదవి వ్యక్తిగత ప్రయోజనాలపైనే ఆసక్తి ఉన్నట్లు ఆయన వ్యాఖ్యానించారు మంత్రి పదవి ఆశతో ప్రజా సమస్యలను పక్కనబెట్టడం మునుగోడు ప్రజలకు తీవ్రమైన అన్యాయం అని అన్నారు ఇరిగేషన్ వంటి ప్రాథమిక సమస్యలపై స్పందించకుండా ఉండటం వల్ల మునుగోడు ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు ఇక ప్రభుత్వ విధానాలపై కూడా ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు మునుగోడు ప్రాంతంపై కక్షధోరణితో నిర్ణయాలు తీసుకుంటున్నారని ఇది ప్రాంత అభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని అన్నారు నీటి పంపిణీ విషయంలో సమగ్ర ప్రణాళిక లేకుండా తీసుకుంటున్న నిర్ణయాలు రైతులను నాశనం చేసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు ఈ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు ఎత్తును 436 మీటర్లకు తిరిగి తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో మునుగోడు రైతుల పక్షాన పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు రైతుల భవిష్యత్తు కోసం ఏ స్థాయికైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రజలు ఇచ్చిన ఓటుకు విలువ ఇవ్వాలంటే ప్రజల సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని గుర్తుచేశారు మొత్తానికి ఈ విలేకరుల సమావేశంలో ఇరిగేషన్ సమస్యలపై ప్రభుత్వ వైఖరి స్థానిక ఎమ్మెల్యే మొండి ధోరణి రైతుల భవిష్యత్తుపై ఉన్న అనిశ్చితి వంటి అంశాలను మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా ప్రస్తావిస్తూ మునుగోడు ప్రాంతానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు

# పేదలకు ఉచిత సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

- నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత 'డయాబెటిస్ క్యాంపు'



**ప్రజావాణి మార్చి 29,నేరేడుచర్ల :** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత 'డయాబెటిస్ క్యాంపు' నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ పరిధిలో పాతనేరేడుచర్ల నందు ఉచిత డయాబెటిస్ మరియు రక్త పోటు తదితర వైద్య పరీక్షల క్యాంపును డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు,క్లబ్ పూర్వ కార్యదర్శి,మున్సిపల్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి లు ప్రారంభించి మాట్లాడారు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సమాజ సేవలో భాగంగా ప్రజారోగ్య అవగాహనకై పలు వైద్య పరీక్షలను వైద్య శిబిరాలద్వారా నిరంతరము నిర్వహిస్తుందని అందులో భాగంగా నేడు ఉచిత మధుమేహ వ్యాధి, రక్తపోటు తదితర వైద్య పరీక్షలను నేడు 75 మందికి నిర్వహించి వైద్య సలహాలు అందించనైనదనీ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, క్లబ్ నిరంతరం హెల్త్ క్యాంపులను నిర్వహిస్తుందని ఇట్టి క్యాంపులను పేదలు,ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి ఎస్ కే యూసుఫ్, క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి, చిలక రాజు,శ్రీను, బాలు, ఆర్ఎంపి మరియు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్, స్థానికులు పోరెడ్డి బుచ్చిరెడ్డి,ఎడవెల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి అమృతారెడ్డి,పోరెడ్డి బాల్రెడ్డి, నూకల సోమిరెడ్డి,కోటయ్య,కట్ట బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్లో ఘనంగా నవభారత సాక్షరత కార్యక్రమం

- చదువు రాని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం
- మహిళ గ్రూప్ సభ్యులకు కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు

**మేడిపల్లి మార్చి 29, (మన ప్రజావాణి)** మహిళలలో అక్షరాస్యతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలకు నవభారత సాక్షరత కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో చదువురాని మహిళా గ్రూపు సభ్యులకు గత ఆరు నెలలుగా చదువు నేర్పి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతున్నారు. ఆ మహిళలు అక్షర జ్ఞానాన్ని తెలుసుకునేందుకు వారందరికీ ఉల్లాస్ పరీక్షలు నిర్వహించారు. బోడుప్పల్ మండల పరిషత్



ప్రాథమిక పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు సుమారు 450 మంది మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మద్దూరి లక్ష్మిసుమతి మాట్లాడుతూ ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అన్నట్లు ఇంట్లో మహిళలు విద్యావంతులైతే ఆ కుటుంబం అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడుస్తుందని, మహిళలందరినీ విద్యావంతులు చేయాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని



అన్ని మహిళ పొదుపు సంఘాల సభ్యులతో విజయవంతంగా నిర్వహిస్తున్నామని,పరీక్షలకు హాజరైన మహిళలందరికీ సర్టిఫికెట్లు అందిస్తామని,చదువురాని మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్విజి లెటర్లుగా పూస వీణ,ఏదుల రేణుక,టి మంజుల,కే వసంత,కె అనిత,ఎం అనిత, ఇందిరా,సునీత,విజయ రాణి, సత్యవతి,జ్యోతి, సుజిత,సంధ్యారాణి,నస్రిన్, సుధాకర్,సుజిత తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పక్షాన నిలిచిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ డివెర్షన్ రాజకీయాలు ఖండనీయం

- తీవ్రంగా ఖండిస్తున్న మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్

**జమ్మికుంట మార్చి 29 (ప్రజావాణి):** దళితుల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు దళిత పక్షపాతి అయిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం అనవసర ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండనీయం దళితుల హక్కుల కోసం ఎప్పుడూ ముందుండే కౌశిక్ రెడ్డి ని రాజకీయంగా బలహీనపరచాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం డివెర్షన్ పాలిటిక్స్ చేస్తోందిఈరోజు అసెంబ్లీలో రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ అంశంపై బీఆర్ఎస్ పార్టీ హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయగా, ఆ అసలు అంశాన్ని పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నించడం జరిగింది. కౌశిక్ రెడ్డి కడియం శ్రీహరి పై అనని మాటలు అన్నారని తప్పుడు ప్రచారం చేయడం పూర్తిగారాజకీయకుట్రేదళితులంటే కౌశిక్ రెడ్డి కి ఉన్న ప్రేమ అందరికీ తెలిసిందే. ఆయన చుట్టూ ఉన్నవాళ్లలో కూడా ఎంతో మంది దళితులే ఉన్నారనే విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకోవాలి. దళితుల అభ్యున్నతే లక్ష్యంగా పని చేసే నాయకుడిని తప్పుగా చూపించే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరిని బయటపెడుతోందిఅసెంబ్లీలో కౌశిక్ రెడ్డి అనని మాటలు అన్నారని ఆరోపణలు చేస్తూ నిరాధార ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ వీడియోలను ప్రజల ముందుకు తీసుకు రావాలి. నిజం బయటపడితే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డివెర్షన్ రాజకీయాలు ప్రజలకు స్పష్టమవుతాయిదళితులను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు వారి హక్కుల కోసం పోరాటం కొనసాగించే నాయకుడు కౌశిక్ రెడ్డి కి ప్రజల పూర్తి మద్దతు కొనసాగుతుందిదళితుల గౌరవం కోసం పోరాటం ఆగదు నిజం కోసం కౌశిక్ రెడ్డి గళం కొనసాగుతుంది



# గుండె పోటుతో మృతి చెందిన నేరేళ్ల రంజిత్ కు ఘన నివాళి అర్పించిన

- బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్.డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు

**జమ్మికుంట మార్చి 29 (ప్రజావాణి)** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ల రంజిత్ 32 సం. రాలు ఆదివారం ఉదయం గుండె పోటు తో మృతి చెందగా మృతునికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారుఈ సందర్భంగా బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో నేరెళ్ల రంజి మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అని, మృతిని ఆత్మకు శాంతి చేకూరాలనివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారుఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే, ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, గంగారపు ప్రశాంత్, గంగారపు తిరుపతి, అంబాల చంద్రయ్య, అంబాల రామ్మూర్తి, గంగారపు వెంకటేష్ అన్నమయ్య ప్రవీణ్, సురేష్ , యం.డి.రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం ,
మార్చి 30 , 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# ముత్తన్నపేట గ్రామంలో సిసి రోడ్డు పనుల ప్రారంభం

- గ్రామాభివృద్ధి నా లక్ష్యం
- సర్పంచ్ గుర్రాల అనురాధ



**బెజ్జంకి,మార్చి 29(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లోని ముత్తన్నపేట గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజురైన 10 లక్షల నిధులతో మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారం ఆదివారం గ్రామ సర్పంచ్ గుర్రాల అనురాధ బాల్ నరసింహారెడ్డి, బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన రహదారి సౌకర్యం వల్ల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని రోడ్లు గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ,ఉప సర్పంచ్ మచ్చ కుమార్, వార్డు సభ్యులు బొర్రా సురేష్, గాజ మంగ, జేతనం రజినీకాంత్ , కనగండ్ల రజిత, కనగండ్ల రామచంద్రం, గ్రామ శాఖ అధ్యక్షులు బండోజు సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రావుల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి ఆలయం 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న పల్లపు సురేందర్





**శేరిలింగంపల్లి,మార్చి 29(మన సమగ్ర ప్రజావాణి):-** గోపనపల్లి గ్రామంలోని డైమండ్ హైట్స్ కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన భక్తులతో కలిసి ఆలయ కార్యక్రమాలలో పాల్గొని,ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ అన్నదానం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కాలనీ వాసులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీ సభ్యులుగా డాక్టర్ కంకల ఎల్లెందర్ కురుమ



**మేడిపల్లి,మార్చి 29( మన ప్రజావాణి)** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి,వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కమిటీని ప్రకటించింది.ఈ కమిటీలో యాదాద్రి జిల్లా మూటకొండూర్ మండలానికి చెందిన కంకల ఏలేందర్ కురుమను సభ్యునిగా నియమించింది. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.ఆయన త్యాగస్ఫూర్తిని యువతకు పరిచయం చేయడం,పోరాట చరిత్రను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడం లక్ష్యంగా ఈ కమిటీ పనిచేయనుందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జయంతి,వర్ధంతి కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.కంకల ఏలేందర్ కురుమను కమిటీ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు,కురుమ సంఘం నాయకులు, సామాజిక వర్గాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఆయన సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు దగ్గరగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య లకు కంకల ఏలేందర్ కురుమ కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కమిటీ లక్ష్యాల సాధనలో కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

# సిరిసిల్ల లో తక్కువ ధరలో స్వచ్ఛమైన ఐస్ క్రీం

- అందరికి అందుబాటులో మహేష్ ఐస్ క్రీం..
- విన్నుతా రకాల ఐస్క్రీమ్ లు
- పలు శుభాకార్యాలకు ప్రత్యేకంగా, ఉచిత రవాణా.




**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని రుచికరమైన ఆరోగ్యకరమైన ఐస్ క్రీమ్స్‌ను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ఈ ఏజెన్సీ ప్రారంభించినట్లు ఐస్ క్రీమ్ డీలర్ నల్ల మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఆర్డర్ పై ఇంటింటికీ న్యాణ్యమైన ఐస్ క్రీమ్స్ సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు.ఈ ఏజెన్సీ ప్రత్యేకతగా హోల్‌సేల్ రిటైల్ విధానంలో అందుబాటులో ఉండే ఈ ఐస్ క్రీమ్స్‌ను వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా తక్కువ ధరలకు అందిస్తామని అన్నారు.పార్టీలు, ఫంక్షన్లు, వివాహాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలకు కూడా ఐస్ క్రీమ్స్‌ను సరఫరా చేస్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఒక బాక్స్ కొనుగోలు చేస్తే ఇంటి వద్దకే డెలివరీ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు.మామిడి, స్ట్రాబెర్రీ, పిస్తా, బట్టర్‌స్కాచ్, చాక్లెట్ వంటి పలు రుచుల్లో ఐస్ క్రీమ్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. మీ ఆర్డర్ల కోసం 24/7 సేవలు అందుబాటులో ఉండగా, ఆసక్తి గల వారు 9440582451 నంబర్‌ను సంప్రదించవచ్చు.

ప్రత్యేకతలు :-మామిడి, స్ట్రాబేర్రి, పిస్తా, బాటర్ స్కాచ్,అమెరికాన్ డ్రై ఫ్రూట్స్, హానిమున్ డి లైట్, కరిమిల్ నట్స్ అందుబాటులో లభించును.

# కార్మికులపై దౌర్జన్యాలు ఆపాలి: తెలంగాణ కుకింగ్ యూనియన్ నాయకులు: నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్

- అలాంటి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కార్మిక సంఘాల డిమాండ్

**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి)చండూరు మార్చి 29:** నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో గ్యాస్ డెలివరీ బాయ్ పై దౌర్జన్యాలను సహించేది లేదని యూనియన్ నాయకులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ అన్నారు చండూరు మండలానికి చెందిన బి.జె.వై.ఎం నాయకుడు పిన్నింటి నరేందర్ రెడ్డి గ్యాస్ డెలివరీ బాయ్ పై చేసిన దౌర్జన్యాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు ఆదివారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పుల్లెంల గ్రామానికి చెందిన బి.జె.వై.ఎం నాయకుడు నరేందర్ రెడ్డి నగేష్ గౌడ్ అనే డెలివరీ బాయ్ గ్యాస్ పుల్లెంల గ్రామంలో సిలిండర్ ఇవ్వడానికి వెళ్లారు ఆ సమయంలో నరేందర్ నాకు అదనపు గ్యాస్ కావాలని నగేష్ ను బెదిరించగా ఇది నా పరిధిలో ఉండదు మా యజమానంతో మాట్లాడి ఏర్పాటు చేస్తానని అనడంతో నేను బిజెపి నాయకుడిని నేను అడుగుతే నీవు



లేదంటావా నా మాటకు విలువ లేదా అని తీవ్రంగా విరుచుకుపడ్డారు అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా తన రాజకీయ బలంతో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి నగేష్‌ను ఉద్యోగం నుండి తొలగించే వరకు యాజమానంపై ఒత్తిడి తెచ్చాడు. నరేందర్ రెడ్డి అరాచకాలు దౌర్జన్యాలు చండూరు మండలం కొత్త ఏమి కాదని అన్నారు గతంలోనూ ఇదే విధంగా అనేకమంది డెలివరీ బాయ్‌ను వేధించి వారి ఉద్యోగం పోవడానికి నరేందర్ రెడ్డి కారణమయ్యారని చాలామంది దగ్గర బెదిరించి డబ్బులు వసూలు చేశాడని ఆరోపించారు డెలివరీ బాయ్స్‌ను వేధిస్తున్న నరేందర్ రెడ్డిని వెంటనే బీజేపీ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి అన్యాయంగా ఉద్యోగం కోల్పోయిన నగేష్ గౌడ్‌కు వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలి ఈ విషయంలో దౌర్జన్యాలకు పాల్పడుతున్న నరేందర్ రెడ్డి పై బిజెపి అధిష్టానం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాజకీయ నాయకులు పలుకుబడి ఉందని రోజువారి జీవనం కొనసాగించే కార్మికులకు పై ఇలా దౌర్జన్యాలు చేయడం వారికి తగదని ఇతవు ఎండనక వాననక ప్రజలకు ఇబ్బంది కలగకుండా కార్మికులు పనిచేస్తున్నారని గుర్తు చేసుకోవాలని ఇదేవిధంగా కార్మికులపై దౌర్జన్యాలకు పాల్పడితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధే మా లక్ష్యం

- కోనాపురంలో రూ. 5 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం.
- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు సర్పంచ్ మైధం రాకేష్.

**చెన్నారావుపేట మార్చి 29 (ప్రజావాణి)** మండలంలోని కోనాపురం గ్రామ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు గ్రామ సర్పంచ్ మైధం రాకేష్ తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సింగరేణి నిధుల నుండి మంజూరైన సుమారు రూ. 5 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో వివిధ అభివృద్ధి



పనులను చేపట్టారు.గ్రామ పరిధిలోని స్మశాన వాటికలో పేరుకుపోయిన రాళ్ల రప్పలను జేసీబీ సహాయంతో తొలగించి చదును చేయించారు. అనంతరం స్మశాన వాటిక చుట్టూ రక్షణ కోసం ఫెన్సింగ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో గ్రామానికి నిధులు మంజూరయ్యాయని రాబోయే రోజుల్లో కోనాపురాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, ఉప సర్పంచ్ మండల నర్సింహారావు, మాజీ సర్పంచ్ కాసుల తిరుమలేశ్, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పురం మల్లయ్య, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఉప్పుల యుగేందర్, గొటుకులు సంపత్, కల్లెపు రవీందర్, బోనాల యాకయ్య, మండల నాగరాజు, గడ్డం లింగమూర్తి, కొమురయ్య, సుమన్,కేసరి రమేష్, కర్రె రమేష్, వార్డు సభ్యులు పోతరాజు రాజు, ఈర నవీన్, అబ్బోబోయిన రాకేష్, మండల అనిల్, పైసా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నంది అవార్డు అందుకుంటున్న సీనియర్ జర్నలిస్టు ఏ బూసి శ్రీనివాస్

- తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డు అందజేత
- సీనియర్ జర్నలిస్ట్ ఏ బూసి శ్రీనివాస్ కు

**జమ్మికుంట మార్చి 29 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ ప్రతిష్టాత్మకమైన నంది అవార్డును అందుకున్నారు. సామాజిక, పత్రిక సేవా రంగంలో చేసిన కృషికి తెలుగు వెలుగు సాహితీ వేదికజాతీయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోతెలుగు వెలుగు



జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు2026 భాగంగా తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డును ఆదివారం కరీంనగర్ ని ఫిలిం భవన్ లో సకల కళా రత్న , ఉగాది పురస్కారాల చైర్మన్ యాదగిరి గౌడ్, ముఖ్యఅతిథి శాంతి కృష్ణ ఆచార్య, ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నందం చేతుల మీదుగా అందుకున్నారు.జాతీయపురస్కారాల ప్రదానోత్సవం కరీంనగర్ పట్టణంలో ని ఫిల్మ్ భవన్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు,సామాజికవేత్త ,సహాయ సలహా దారు గూట్ల రాజ మల్లయ్య, తెలుగు వెలుగు సాహితీ వేదిక ముఖ్య అతిథులు ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ సినీనటి గుంటుక రాధిక,కిరణ్ కుమార్,అద్దంకి నాగరాజు ,వంగల శాంతి కృష్ణ, ఆచార్య పోలోజు రాజ్‌కుమార్,పొడిచెట్టి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు చిటికెన వేణు

**జమ్మికుంట మార్చి 29 (ప్రజావాణి):** కరీంనగర్ లో ని ఫిలిం భవన్ లో జరిగినటువంటి తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితి సాంస్కృతిక ఉత్సవాలలోభాగంగా జాతీయ ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వాహకులు గౌరవనీయులు సకల కళా రత్న యాదగిరి గౌడ్ చైర్మన్ ఉగాది పురస్కారాలుఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందితెలుగు వెలుగు సాహితీ వేదిక ఉగాది పురస్కారాల్లో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట ఉపాధ్యాయులు సిహెచ్ వేణు స్కూల్ అసిస్టెంట్, ఇంగ్లీష్ కి ఈ ప్రతిష్టాత్మక తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార అవార్డు అందుకోవడం జరిగినది జమ్మికుంట ఇల్లంతకుంట మండలాల్లో వీరు చేసినటువంటి విద్యా రంగానికి, పాఠశాలలో చేసినటువంటి



సేవలకు గుర్తింపుగా ఇట్టి ప్రతిష్టాత్మక తెలుగు వెలుగు ఉగాది పురస్కారం నంది అవార్డు అందుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సభాధ్యక్షులు గూట్ల రాజ మల్లయ్య ,సామాజికవేత్త సహాయ సలహాదారు తెలుగు వెలుగు సాహితీ వేదిక శాంతి కృష్ణ ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత పాల్గొన్నారుతెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార అవార్డు అందుకున్నటువంటి సిహెచ్. వేణు ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్జీమ్ ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు కే జయప్రకాష్ కే. సత్యం ఎం సమిరెడ్డి జి. అన్నపూర్ణ ఏ. సురేష్ రామకృష్ణ కే. శంకర్ రాధిక రాణి ఎం. ఐలయ్య డి. ఉమాదేవి యు. లక్ష్మణాచారి డి. పరమేష్ వనిత స్రవంతి అభినందించారు.

# ఉగాది మహానంది జాతీయ పురస్కారంప్రదానం డాక్టర్ ఉడుగుల సురేష్‌కు

- వైద్య ఆరోగ్య సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న ప్రముఖ వైద్యులు సురేష్

**జమ్మికుంట మార్చి 29 (ప్రజావాణి)** కరీంనగర్.వైద్య ఆరోగ్య సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న ప్రముఖ వైద్యులు, జమ్మికుంట లో డాఉడుగుల సురేష్ నిఉగాది మహానంది జాతీయ గౌరవ పురస్కారం'తో ఘనంగా సత్కరించారుఆదివారం కరీంనగర్‌లో జరిగిన పరాభవ నామ సంవత్సర ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా ఈపురస్కారాన్నిఅందజేశారుతెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్.సంయుక్తఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించబడింది. వైద్య వృత్తిలో ఉంటూనేసామాజిక బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నందుకు గాను డా॥ సురేష్‌ను ఈప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారుఈ సందర్భంగా డా ఉడుగుల సురేష్ మాట్లాడుతూవైద్య వృత్తిని ఒక సేవగా భావించి చేస్తున్న నా ప్రయత్నానికి ఈ పురస్కారం దక్కడం చాలా సంతోషంగా ఉంది. ఈ గౌరవం నా బాధ్యతను మరింత పెంచింది. భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తాను. ఈ గుర్తింపునిచ్చిన నిర్వాహక కమిటీకి నా హృదయపూర్వక ధన్యవాదాలుఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కవులు, కళాకారులు మరియు వైద్య రంగ నిపుణులు పాల్గొని డాసురేష్‌కు అభినందనలు తెలియజేశారు



# గ్రామ స్వరాజ్యం చంద్రన్నతోనే సాధ్యం గువ్వల రమేష్ రెడ్డి

**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 29**చౌడేపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి మాట్లాడుతూ, స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కలలు కన్న గ్రామ స్వరాజ్యం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మండల కేంద్రం చౌడేపల్లిలోని బస్టాండ్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత పేద, బలహీన వర్గాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయని ఆయన తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి



చాటిన ఘనత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. భారతదేశంలో సంక్షేమ పాలనకు మార్గదర్శకంగా నిలిచిన పార్టీగా తెలుగుదేశం పార్టీ గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. గత 44 సంవత్సరాలుగా పార్టీ ప్రజలకు అందించిన సేవలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోయకొండ సుబ్బు,శ్రీధర్ రాజు,ముని వెంకటప్ప, కుమార్ రెడ్డి, ధర్మ తేజ, పవన్ కుమార్, నాగరాజు రెడ్డి, ఫనీ, సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకట్ రమణ, వెంగళపల్లి రమణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాణి చారిటబుల్ ట్రస్ట్ చే నిరాశ్రయులకు ఉచిత వైద్య శిబిరం.

**చిత్తూరు మార్చి 29 ప్రజావాణి:** చిత్తూరు జిల్లా కేంద్రంలోని చిత్తూరు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ చే నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతిగృహము చిత్తూరు నందు, ఉచిత వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాణి చారిటబుల్ ట్రస్ట్, చిత్తూరు వారి ఆధ్వర్యంలో నిరాశ్రయుల వసతి గృహము( మెప్మా) నందు సుమారు 70 మందికి పైగా వైద్య సేవలు అందించడం జరిగింది. ఉచిత వైద్య సేవ ద్వారా డా. వి. సురేష్, డా. వి.అనురాధ డా. ఏ.ఆర్.గుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో వృద్ధులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు, ఇతర వైద్య సేవలు అందించారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధుల ఆరోగ్య సమస్యలపై వైద్యులు దృష్టి




సారించారు. ఈ సందర్భంగా వాణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ వి.ధనుంజయ నాయుడు మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్య సేవలు అందించడం మన సామాజిక బాధ్యత అని నివాసం కోల్పోయిన కుటుంబాలకు వైద్య సహాయంతో పాటు ఆరోగ్య అవగాహన కూడా అవసరమని ఈలాంటి శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న లబ్ధిదారులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ రమణ, డేవిడ్, సంస్థ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలతో వినియోగదారులపై భారం మోపుతున్న గురుకృప గ్యాస్ ఏజెన్సీ

- **సిలిండర్ అసలు ధర ... రూ.963 వసూలు చేసేది ...రూ.1000**
- **ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకొని అధికారులు**

**షాబాద్, మార్చి 28 (ప్రజావాణి)** అసలే గ్యాస్ సిలిండర్లు దొరక్క వినియోగదారులు ఇబ్బందులు పడుతుంటే...ఒక్కో సిలిండర్ పై రూ. 37 అధికంగా వసూలు చేస్తున్నారు... బుకింగ్ చేసిన వారం రోజులకు కూడా గ్యాస్ బండ ఇవ్వకుండా తాము ఇచ్చినప్పుడే సిలిండర్ తీసుకోవాలంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.బుకింగ్ చేసిన ప్రతిఒక్కరికీ ఇంటికి సిలిండర్ అందించాల్సి ఉన్నా..తాము చెప్పిన చోటికే ,చెప్పిన సమయానికే రావాలంటూ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు సదరు గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది. వివరాల్లో కెళ్తే ...షాబాద్ మండల పరిధిలో హెచ్.పీ గ్యాస్ సరఫరాను షాద్‌నగర్‌కు చెందిన గురుకృప గ్యాస్ ఏజెన్సీ నిర్వహిస్తోంది. ఈ ఏజెన్సీకి మండలంలో సుమారు రెండు వేలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉంటాయి. ప్రస్తుతం హెచ్.పీ గృహ గ్యాస్ సిలిండర్ ధర రూ. 963 ఉండగా.. రూ.1000 వసూలు చేస్తోంది. ఎవరైనా ఇదేంటని ప్రశ్నిస్తే, డెలివరీ ఛార్జీ అంటూ, చిల్లర లేవని బుకాయిస్తున్నారు.ప్రభుత్వం ప్రతీ గ్యాస్ బండకు వసూలు చేసే మొత్తం సొమ్ముతో ఇంటికే సరఫరా చేయాలి. కానీ షాబాద్ లో మాత్రం గ్యాస్‌బుకింగ్ చేసుకున్న వినియోగదారులు ప్రతి రోజూ సిలిండర్ల కోసం స్థానిక పీఅర్ఆర్ క్రీడాప్రాంగణం వద్ద ఎదురుచూడాల్సిందే. గ్యాస్ దొరుకుతుందో లేదోనని వినియోగదారులు ఉదయం 7 గంటల నుంచే అక్కడ బారులు తీరుతున్నారు. ఏజెన్సీ సిబ్బంది మాత్రం తీరిగ్గా తమకు తోచిన సమయానికి తీరిగ్గా వస్తున్నారు. మండలంలో 41 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ హెచ్.పీ సిలిండర్ కావాలంటే ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. సిలిండర్ బుకింగ్ అయిన రోజు లేదంటే మరుసటి రోజే సరఫరా చేయాల్సి














ఉన్నా, వారం రోజుల తరువాతే రావాలంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.
సమస్య ఎదురయ్యిందంటే షాద్‌నగర్ వెళ్లాల్సిందే..గ్యాస్ బుకింగ్, కేవైసీ ఇతరత్రా సమస్యలు ఎదురైతే మండలంలోని హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు షాద్‌నగర్ వెళ్లాల్సిందే.అక్కడికి వెళ్ళినా ఇప్పుడు బిజీగా ఉన్నాం.. మళ్ళీ రావాలంటూ వినియోగదారులను తమ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారు. ఇప్పటికే పలుమార్లు సదరు ఏజెన్సీపై అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. సదరు గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకొని, స్థానికంగా గ్యాస్ ఏజెన్సీను ఏర్పాటు చేసి మండల ప్రజల కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు .

# తెలంగాణ గణిత ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా మండవ ఉపేందర్

**చిలుకూరు మార్చి 29(ప్రజావాణి):**తెలంగాణ గణిత ఫోరం సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశం కాకతీయ కాన్సెప్ట్ స్కూల్ సూర్యాపేట యందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఉన్నత పాఠశాలకు తప్పనిసరి రెండు గణిత పోస్టులు మంజూరు చేయాలని, ప్రతి ఉన్నత పాఠశాలకు గణిత ల్యాబ్ ఏర్పాటు చేయాలని కోరారు .అనంతరం టిఎంఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు చేయుటకు రాష్ట్ర పరిశీలకులుగా కొరివి కృష్ణ, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి అడిగే సతీష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. టీఎంఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా చిలుకూరు మండలానికి చెందిన మండవ. ఉపేందర్ ని ప్రధాన కార్యదర్శిగా జలగం. పురుషోత్తం,ఆర్థిక కార్యదర్శిగా సురేందర్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా



వెంకటేశ్వర్లు,టిఎంఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నరేంద్ర




స్వామి,జిల్లా మాజీ అధ్యక్షులు మందాటి అశోక్, మాజీ ప్రధాన కార్యదర్శి డి కోటేశ్వరరావు, మాజీ ట్రెజరర్ కే .శ్యామ్ గణిత ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అశ్వాపురం లో టీడీపీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

- **శుభాకాంక్షలు తెలియజేసిన తుళ్లూరి ప్రకాష్.**

**మన ప్రజావాణిపినపాక నియోజకవర్గంఫిబ్రవరి 30:**అశ్వాపురం మండల కేంద్రంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గల స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు... ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు... ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు, మేజర్ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ మాట్లాడుతూ...ముందుగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి..పార్టీ ఒక రాజకీయ వేదిక మాత్రమే కాదు ఇది కొట్లాది మంది తెలుగు వారి ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం అన్నారు...సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు.. అనే నినాదంతో ఎన్టీఆర్ ప్రజల్లోకి వెళ్లిన తీరు భారత రాజకీయాల్లో ఒక అరుదైన ఘట్టం అన్నారు..పేద వారికి కూడు,గూడు,గుడ్డ ఇవ్వాలనే ఆయన సిద్ధాంతాన్ని సదా పాటిస్తున్నామని,టీడీపీ ఆవిర్భావం తర్వాతనే సమాజంలో అణగారిన, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా, సామజికంగా గుర్తింపు వచ్చిందన్నారు. దేశానికి సంక్షేమం పరిచయం చేసింది మన పార్టీ అన్నారు..తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ ఈ పండుగ సందర్భంగా ప్రతి కార్యకర్తకు పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరి గంగా భవాని, కంసాని సురేష్, టీడీపీ వాసు, రాయల అరుణ, ఆచంట అనిత, సాయి ప్రకాష్, కొర్లకుంట శ్రీనివాస్, మల్లెల రమణ, త్రివేణి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# తోపనగడ్డ తండాలో ఉత్సాహంగా వనభోజనాలు



**చెన్నారావుపేట మార్చి 29 (ప్రజావాణి)** :మండల కేంద్రంలోని తోపనగడ్డ తండాలో ఆదివారం వనభోజన కార్యక్రమం జరిగింది. తండావాసులంతా కలిసికట్టుగా వెళ్లి ప్రకృతి ఒడిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చని చెట్ల నీడన సామూహిక భోజనాలు చేస్తూ ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. వనభోజనాల వల్ల ప్రజల మధ్య ఐకమత్యం పెరుగుతుందని సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ వన భోజనాల విందులో మాజీ సర్పంచ్ ఈర్య,మాజీ వార్డు మెంబర్లు బాలు, శారద,గుగులోత్ జయరాం, భానోత్ సాగర్,రమేష్, ప్రసాద్, పర్సు, రాములు, వీర స్వామి,హట్టి, బంగరు, హరి చంద్, ఆకు బాయ్,చిట్టి, గమ్మక, ఉమ, దేవులి, సునిత మరియు తండా వాసులందరూ పాల్గొని ఈ వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం

- **పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్**

**జమ్మికుంట మార్చి 29 (ప్రజావాణి)** ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, పాడి రైతులు తమ పశు వులకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సుమారు 145కి పైగా పశువులకు టీకాలు వేశారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్ వార్డు సభ్యులు వినీత శ్రీలత కృష్ణ పశు వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రావు, తిరుపతి జెవి ఓ రవీందర్ ఎల్ ఎస్ ఏ కనకయ్య ఎల్ ఎస్ ఏ ప్రేమ్ కుమార్ ఎల్ ఎస్ ఏ గోపాల మిత్రులు కోడంశ్రీనివాస్ తిరుపతిమహేందర్ సాయి తేజ పాడి రైతులు పాల్గొన్నారు.



# చిన్నకొండ మర్రి వద్ద రోడ్డు ప్రమాదం స్కూటర్ దారుడికి తీవ్ర గాయాలు



**మన ప్రజావాణి చౌడేపల్లి మార్చి 29**అన్నమయ్య జిల్లా, చౌడేపల్లి మండలం చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారిపై చిన్నకొండ మర్రి సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం, బోయకొండ నుంచి చౌడేపల్లి కి వెళ్తున్న ప్రైవేట్ బస్సు, అదే దారిలో చౌడేపల్లి నుంచి బోయకొండ కి ప్రయాణిస్తున్న స్కూటర్ ఇస్ట్ కి ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో స్కూటర్‌పై ప్రయాణిస్తున్న నాగరాజా (45) తీవ్రంగా గాయపడ్డాడు. ముఖ్యంగా తలకు బలమైన గాయం కావడంతో ఆయన పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ప్రమాదం గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన నాగరాజాను సమీప చౌడేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం నాగరాజా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో, మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతున్నట్లు వైద్యులు తెలిపారు.సమాచారం అందుకున్న ఎస్ఐ చిన్న రెడ్డప్ప సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.రోడ్డు భద్రతపై ఆందోళన ఈ ప్రాంతంలో వాహనాలు అతివేగంగా నడపడం వల్ల ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని వేగ నియంత్రణ చర్యలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉల్లాస్ పథకానికి ఊపు



**రాయికల్:మార్చి29 (ప్రజావాణి):**రాయికల్ పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉల్లాస్ విద్య యోజన పరీక్షను నిర్వహించినట్లు మెప్మా టిఎంసి శరణ్య తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా వయోజనులకు విద్య అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2022లో ప్రారంభించిన “ఉల్లాస్ పథకం వేగంగా అమలవుతోందని, నిరక్షరాస్యత నిర్మూలనతో పాటు జీవన నైపుణ్యాలు, ఆర్థిక అవగాహన,డిజిటల్ విద్యను ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని,ఈ కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాస్యులకు చదువు,రాయడం, లెక్కించడం వంటి ప్రాథమిక విద్య అందిస్తున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ నిరక్షరాస్యులకు గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో తరగతులు నిర్వహిస్తూ అక్షరాస్యతను పెంపొందిస్తున్నామని,ప్రతి అభ్యాసికి పరీక్షల ద్వారా మూల్యాంకనం చేసి, ఉత్తీర్ణులకు ధృవపత్రాలు అందజేస్తున్నారని దానిలో భాగంగా ఈరోజు 160 మందికి పైగా ఉల్లాస్ పరీక్ష నిర్వహించామని,తెలంగాణలో ఈ పథకం విస్తృతంగా అమలవుతూ లక్షలాది మందికి లబ్ధి చేకూరుతోందని, రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో అభ్యాస కేంద్రాలు ఏర్పాటు చేసి, విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కృషితో “ఉల్లాస్” పథకం దేశంలో అక్షరాస్యత శాతం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట పీఏసీఎస్ 68వ సర్వసభ్య సమావేశం

- 31 వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సభ సమావేశం.

**చెన్నారావుపేట మార్చి 29 (ప్రజావాణి):**మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) 68వ సర్వసభ్య సమావేశం ఈ నెల 31న నిర్వహించనున్నట్లు సంఘం సీఈఓ చిట్టె రవి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11:00 గంటలకు సంఘ కార్యాలయ ఆవరణలో పీఏసీ అధ్యక్షులు వి.విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది.ఈ సమావేశంలో గత సమావేశ తీర్మానాల ఆమోదంతో పాటు ప్రధానంగా ఈ క్రింది అంశాలపై చర్చించనున్నారు.01-04-2024 నుండి 31-03-2025 వరకు జరిగిన ఆదాయ వ్యయాలు ఆస్తిపాస్తుల పట్టికలు మరియు 2024-25 వార్షిక ఆడిట్ నివేదికల పరిశీలన, ఆమోదం. 01-04-2025 నుండి 28-02-2026 వరకు జరిగిన ఆడిట్ కాని జమా ఖర్చుల పరిశీలన 2026-2027 సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌పై చర్చించి ఆమోదించనున్నారు. ప్రభుత్వ వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.సంఘం సభ్యులు మరియు రైతులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని సీఈఓ చిట్టె రవి కోరారు.

# హోటల్ లో కానరాని కమర్షియల్ సిలిండర్...దర్శనమిస్తున్న డొమెస్టిక్ సిలిండర్

- పట్టించుకోని అధికారులు
- గ్యాస్ లేక సామాన్య ప్రజల ఇబ్బందులు







**షాబాద్,//మార్చి29(ప్రజావాణి)** గత కొన్ని రోజులుగా గ్యాస్ కొరత వుందనే ప్రచారాన్ని గ్యాస్ ఏజెంట్లు సొమ్ము చేసుకుంటున్నారు. గృహ వినియోగానికి వాడే సిలిండర్ ను ఎక్కువ ధరకు వ్యాపారులకు విక్రయించి గ్యాస్ ఏజెంట్లు సొమ్ము చేసుకుంటున్నాయి. షాబాద్ మండలం లో సుమారుగా అన్ని హోటల్, చిరు వ్యాపారులు,బేకరీలు, స్వీట్ షాప్ లు మొత్తం గృహ వినియోగానికి వాడే సిలిండర్ ఉపయోగిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారిని సంప్రదించగా వారు స్పందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇటువంటి అక్రమ అమ్మకాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- మానవత్వం చాటుకున్న కోదాడ దేవి మెడికల్ యజమాని సుధాకర్



**చిలుకూరు మార్చి29(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ నగర్ కాలనీకి చెందిన కందుకూరీ గురవయ్య ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినాడు . అతని భార్య కూడా చనిపోవడంతో వారి ఇద్దరు పిల్లలు నిరుపేద కుటుంబం వలన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కోదాడ దేవి మెడికల్ యజమాని సుధాకర్ మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా కుటుంబ సభ్యులకు 50 kg బియ్యం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, నూకపంగు మణికంఠ, మల్లెపంగు చిరంజీవి, కందుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మర్కోడులో మహిళలకు "అమ్మకు అక్షరమాల" పరీక్ష



**మన ప్రజావాణి,పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 30:**ఆళ్లపల్లి మండలం మర్కోడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన "అమ్మకు అక్షరమాల" పరీక్ష కార్యక్రమం మహిళలలో విద్యా చైతన్యాన్ని పెంపొందించే దిశగా విశేషంగా నిలిచింది. ఇందిరా క్రాంతి మహిళా సంఘ సభ్యులలో నిరక్షరాస్యులను గుర్తించి వారికి అక్షరాస్యత సాధనలో భాగంగా ఈ పరీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుతారి రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై మహిళలు విద్యను అభ్యసించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఏపిఎం శ్రీనివాస్, సీసీ పెద్దులయ్య పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగాయి.ఈ పరీక్షల్లో వివోసు దొడ్డి రాము, బొమ్మెర రామ నరసయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామీణ మహిళలు చదువు వైపు ముందడుగు వేయడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా సెక్రటరీ గా ఆకారం రమేష్

**మందమర్రి, (మన ప్రజావాణి) మార్చి 29:** మందమర్రి చెందిన ఆకారం రమేష్ డిసిసి సెక్రెటరీ గా నియమితులయ్యారు. గతంలో ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ విభాగాల్లో చురుగ్గా పాల్గొని 2023 ఎన్నికల్లో వివేక్ గెలుపులో కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా ఆకారం రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు.నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కి, డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజావాణి కథనానికి స్పందన

- అమీనాబాద్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతు.

**చెన్నారావుపేట మార్చి 29 (ప్రజావాణి):**మండల కేంద్రంలోని అమీనాబాద్ గ్రామంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్ల సమస్యపై ప్రజావాణి పత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు ఎట్టకేలకు స్పందించారు. లో-టెన్షన్ (ఎల్ టి) వైర్లపై 11ఖఎ లైన్లు ఉండటం వల్ల తరచూ షార్ట్ సర్క్యూట్‌లు జరుగుతున్నాయని దీనివల్ల వోల్టేజ్ పెరిగి ఇళ్లలోని టీవీలు ఫ్రిజ్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై 'ప్రజావాణీ'లో (మార్చి 23న) ప్రచురితమైన కథనం విద్యుత్ శాఖ అధికారుల్లో కదలిక తెచ్చింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలించిన సిబ్బంది ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, వైర్ల మధ్య తగిన దూరం ఉండేలా చర్యలు తీసుకున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు


ప్రజావాణి

ఒక్కసారిగా పెరుగుతున్న విద్యుత్ వోల్టేజీ... బిక్కుబిక్కుమంటున్న అమీనాబాద్

చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.చాలా కాలంగా



పెండింగ్‌లో ఉన్న సమస్యను వార్తా కథనం ద్వారా వెలుగులోకి తెచ్చి పరిష్కారానికి కృషి చేసిన ప్రజావాణి పత్రికా యాజమాన్యానికి అమీనాబాద్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మంథనిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**మంథని. మన ప్రజావాణి.** మంథనిలో ఈరోజు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నామని తెలుగుదేశం పార్టీ మంతని నియోజక వర్గ ఇన్చార్జి అందె భాస్కరాచారి అన్నారు ఆనాటి నుండి ఈనాటి వరకు పార్టీ దిగ్విజయంగా పేదల పక్షాన నిలబడి ఉందని అన్నారు ఈరోజు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని నియోజకవర్గ కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి పార్లమెంటు అడహాక్ కమిటీ సభ్యులు అందె భాస్కరాచారి అన్నగారి విగ్రహానికి పూలమాల వేసి జెండావిష్కరణ చేశారు తెలుగువారి ఆత్మగౌరవం అద్బున్నది కోసం తెలుగుదేశం పార్టీ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినదించిన అన్నగారు పేద ప్రజల అండగా నిలిచారు అణగారిన బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా గుర్తింపు వచ్చింది ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంటు పెద్ద పెల్లి అధ్యక్షులు బడుగు మహేష్ మంథని మండల అధ్యక్షులు పూజలు కమాన్పూర్ మండల అధ్యక్షులు సత్యనారాయణ రామగిరి మండల అధ్యక్షులు రామకృష్ణ కాటారం మండల అధ్యక్షులు మల్లారెడ్డి ముత్తారం మండల అధ్యక్షుడు రాజమహల్ మహదేవ్పూర్ మండల్ ప్రధాన కార్యదర్శి ధర్మయ్య





మొదలవారి పాల్గొన్నారు

# పశు వైద్య శిబిరం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్

- పశువులకు అవసరమైన చికిత్సలుటీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని

**జమ్మికుంట మార్చి 29 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉంది. మన గ్రామంలో పశుసంపద అభివృద్ధి కోసం ఈ శిబిరంఎంతోఉపయోగపడుతుందిఈ కార్యక్రమం ద్వారా పశువులకు అవసరమైన చికిత్సలు, టీకాలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంజరుగుతుందితమన రైతులకు పశువులు ముఖ్యమైన ఆర్థిక వనరు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి పశువుల ఆరోగ్యం బాగుంటే రైతుల జీవితం కూడా అభివృద్ధి చెందుతుందిఈ శిబిరం నిర్వహణ లో సహకరించిన వైద్య సిబ్బందికి సంబంధిత అధికారులకు హృదయపూర్వకతెలియజేస్తున్నానుటేకుర్తి గ్రామంలో జాతీయ ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని



టేకుర్తి గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ విజేందర్ రావు తిరుపతి రవీందర్ ఎల్ ఎస్ ఏ కనకయ్య ఎస్ఐసి ఏ ప్రేమ్ రైతులు



# శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో 44వ వార్షికోత్సవం లో పాల్గొన్న

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**జమ్మికుంట మార్చి 29 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ సరస్వతి విద్యపీఠం వారి శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో 44వ వార్షికోత్సవం వేడుకల పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్.ని ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రధానాచార్యులు,ఆచార్యులు,పూర్వ విద్యార్థులు అనంతరం చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతవాసులకు 44 సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నతస్థాయికి వెళ్ళేలా విద్యను అందించిన పాఠశాల ఇట్టి పాఠశాలలో ఆచార్యులు విద్యతో పాటు పెద్దలను గౌరవించే విధానం సంస్కృతి సంప్రదాయాలు అందించే వాటిలో మొదటిది ఆవాస విద్యాలయం అని అలాగే విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు శారీరక,మానసిక ఉల్లాసం కోసం



ఆటలపోటీల విషయంలో ముందు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్,



ప్రధానాచారులు,ఆచార్యులు, శ్రీనివాస్ రెడ్డి, ముక్క జితేందర్, ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఎన్నారై నాగులవంచ నరసింహారావు ఆధ్వర్యంలో గుర్రంపోడులో చలివేంద్రం ఏర్పాటు

**గుర్రంపోడు:మార్చి 29,** :నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎన్నారై నాగులవంచ నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బీఆర్ఎస్ గుర్రంపోడు మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు, స్థానిక సర్పంచ్ జాల యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ.. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించిన ఎన్నారై నాగులవంచ నరసింహారావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరి ధనుంజయ, సర్పంచులు సింగం బాలకృష్ణ, పిల్లి ఉమారాణి అభినయ్ యాదవ్, సల్వాది సరస్వతి నగేష్,మాజీ సర్పంచ్ బచ్చనబోయిన రేణుక శ్రీనయ్య ఉప సర్పంచ్ కోట్ల శ్రీనాథ్ సుప్రియ,బీఆర్ఎస్ నాయకులు రామగిరి చంద్రశేఖర రావు, నాగులవంచ నాగేశ్వర రావు,కూనూరి సైదిరెడ్డి, ఇనుపాముల రామారావు, నాగులవంచ పరశురాం రావు,కామల్ల రాములు, నాగులవంచ లక్ష్మీ నారా య ణరావు, మేకల వెంకట్ రెడ్డి,కట్టెబోయిన రాంబాబు, షేక్ సి రాజ్ షేక్ మోహిన్,స్థానికులు జాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన అమాలి సంఘం



**జమ్మికుంట మార్చి 29 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన కటకం మధు అనారోగ్యంతో ఆదివారం రోజు చనిపోవడం జరిగింది, వారి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్న బిజిగిరి షరీఫ్ హమాలి సంఘం అధ్యక్షుడు రాచపల్లి సమ్మయ్య వైస్ ప్రెసిడెంట్ కటుకూరి తిరుపతి తిప్పారు రఘు రాచపల్లి రాజయ్య రాచపల్లి రాజకుమార్ రాం వంశీ మల్లికార్జున్ తిప్పారపు రాజేష్ ఎర్ర తిరుపతి రాచపల్లి సమ్మయ్య రాచపల్లి లక్ష్మణ్ రాచపల్లి రాములు తిరుపతి ఎర్ర రాజు మాదాసి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ శిల్వరాజ్‌ను పరామర్శించిన కమలరాజ్

● :కిడ్నాప్ ఘటనపై ఆరా తీసిన బీఆర్ఎస్ నాయకులు



**ముదిగొండ మార్చి 29 ప్రజావాణి** ముదిగొండ మండలం పండ్రేగుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాము శిల్వరాజ్ ఇటీవల కిడ్నాప్‌కు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి శిల్వరాజ్ స్వగ్రామానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఘటన వివరాలు అడిగి తెలుసు కున్న కమలరాజ్, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పార్టీ నాయకులు, గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఘనంగా గుర్రంపోడు గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తృతీయ వార్షికోత్సవ వేడుకలు



**గుర్రంపొడి మార్చ్ 29,** :నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నింబారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే అంశంలో పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలని పాఠశాలలో నేర్పించే క్రమశిక్షణతో పాటు వారి తల్లిదండ్రులు వారికి క్రమశిక్షణకు సంబంధించిన విషయాలు నేర్పించి పాఠశాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శిరీషా రెడ్డి,ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్,జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి,జే వీవీ అధ్యక్షులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,సతీష్ రెడ్డి,స్థానిక సర్పంచ్ జాల యాదయ్య, ఆమలూరు సర్పంచ్ మేకల రమణ సత్యనారాయణ,జూనూతల సర్పంచ్ వసంత రాజశేఖర్, సిపిఐ నాయకులు రేపాక లక్ష్మీపతి,ఊట్లపల్లి ఉప సర్పంచ్ అన్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవయ్య,రాచల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు మహాదేవ్ ట బర్సీ ఊ జయంతి పండుగ సందర్భంగా కుస్తీ పోటీలు, అన్నదాన కార్యక్రమం..

● మాజీ ఎంపీపీ యశోద నీలు పటేల్..




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి...29:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల మహాదేవుడు ట బర్సీ ఊ పండుగ సందర్భంగా ఆదివారం రోజున రాత్రి మహా పరమ శివుని ఆలయంలో భజన భక్తి పాటలు నిర్వహిస్తామని, అలాగే ఉదయం సోమవారం రోజున మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అలాగే పెద్ద ఎత్తున కుస్తీ పట్టేందుకు మల్ల యోధులు తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి మల్ల యోధులు కుస్తీ పట్టేందుకు తరలిరావాలని, గ్రామ మాజీ ఎంపీపీ నీళ్లు పటేల్ కోరారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నీళ్లు పటేల్ మాట్లాడడం జరిగింది.. అలాగే కుస్తీ పోటీలో గెలుపు పొందిన వారికి నగదు రూపంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు.. గ్రామ పెద్దలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు..

# అసెంబ్లీలో నీటి ఎద్దడిపై ,గళం విప్పిన నాయకుడు

**- మారుమూల గ్రామాలకు బోర్ వేయించి గ్రామానికి ఊపిరి పోసిన సిర్పూర్ శాసన సభ్యులు**

**- నీటి సమస్య పరిష్కరించిన శాసనసభ్యులుకు గ్రామస్తుల పాలాభిషేకం**

**- అప్పుడు తండ్రి,ఇప్పుడు తనయుడు గా గ్రామస్తుల హర్షం**



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :మార్చి 29,:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలంలోని మారుమూల గ్రామాలైన జిల్లెడ,మోర్లిగూడ గ్రామాలకు ఎమ్మెల్యే డా, పాల్వాయి హరీష్ బాబు కలెక్టర్‌తో మాట్లాడి మారుమూల ప్రాంతంలో బోర్ వేయించి గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కరించిన నాయకుడిగా నిలిచారు. గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా సిర్పూర్ నియోజకవర్గంలోని ఎన్నో సమస్యలపై అసెంబ్లీలో స్వరం వినిపించిన నాయకుడిగా కూడా పేరు సంపాదించుకున్నారు. ఇప్పుడు నీటి ఎద్దడి సమస్యపై అసెంబ్లీలో గట్టిగా గళం వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న తీవ్రమైన నీటి ఎద్దడి గురించి వివరంగా చర్చిస్తూ, ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఎమ్మెల్యే కృషితో బోర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ,కృతజ్ఞతగా పాలాభిషేకాలు నిర్వహించారు. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి ముందుండి పరిష్కారం చూపిన నాయకుడిగా ఆయనపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు..
ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యమకారుల దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్ కర్ణాకర్ రెడ్డి

**-ఉద్యమకారుల పట్ల హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలి**

**: హైకోర్టు అడ్వకేట్ కర్ణాకర్ రెడ్డి**

**హన్మకొండ : మార్చి 29, :**
హన్మకొండ జిల్లా, బాలసముద్రం జయశంకర్ పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన ప్రకటనను స్వాగతిస్తూ చట్టబద్ధత కమిటీకై మహాదీక్ష కార్యక్రమాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమకారులు నిర్వహించారు. ఈ దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ కర్ణాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: తెలంగాణ ఉద్యమకారులను గుర్తించుటకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో రాజకీయాలకు అధికంగా చట్టబద్ధత కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, ఉద్యమకారుల పట్ల హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నేత్రపర్వంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

**- రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం**

**- ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం**



**ఖమ్మం, భద్రాచలం : మార్చి 29,** :దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహో త్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మిధిలా ప్రాంగ ణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశంలో పాల్గొన్నారు.పట్టాభిషేక వేడుకలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్చా రణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత రామాలయంలో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గౌతమీ నదీ తీరంనుంచి పవిత్ర తీర్థములను తీసుకువచ్చి రాజ లాంఛనాలతో మిధిలా ప్రాంగణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. భాజా భజంత్రీల నాదాలు, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.
కళ్యాణ మండపంలో స్వామివారు ఆశీనులైన అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. తరువాత పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం, భగవత్ శాస్త్ర పారాయణాలు జరిగాయి. పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ నిర్వహించగా, అనంతరం హారతులు సమర్పించారు.పట్టాభిషేక వేడుకల సందర్భంగా మిధిలా ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలను చల్లి ఆశీర్వదించారు.శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఐటీడీఏ పీఓ రాహుల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థిస న్నట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. గిరి మార్ట్ ప్రారంభానంతరం అక్కడ అమ్మకానికి ఉంచిన గిరిజన ఉత్పత్తులను గవర్నర్ సతీసమేతంగా పరిశీలించి, వాటి ప్రత్యేకతలు, తయారీ విధానం, మార్కెటింగ్ సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహి ంచారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది.

# అభివృద్ధి పేరుతో అన్యాయం చేయొద్దు

- కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మార్చి 29**కల్వచర్ల గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేసిన నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా పూర్తిగా వినియోగించాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి తెలిపారు.గ్రామంలో అత్యవసర అవసరాలు ఉన్న అనేక ప్రాంతాలు ఉన్నప్పటికీ, వాటిని పక్కనబెట్టి కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం నిధులను మళ్లించడం సరైన విధానం కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు.ఎన్నో ఏళ్లుగా కల్వచర్ల గ్రామం నుండి నవాబ్ పేట్ వరకు ఉన్న 20,30 అడుగుల వెడల్పు రహదారిని,కొత్తగా ఏర్పడే గ్రీన్ ఫీల్డ్ రహదారికి అనుసంధానంగా చేసి అభివృద్ధి చేస్తే గ్రామానికి మరింత ప్రయోజనం ఉంటుందని భావించి,దాని కోసం నిధులు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.అయితే ప్రస్తుతం ఆ రహదారిని కేవలం 12 ఫీట్ వెడల్పుతో,ఇట్టి ప్రాంతంలో అత్యవసరంగా నిర్మించడం గ్రామ భవిష్యత్తుకు అనుకూలం కాదని,ప్రజల ఆశలను దెబ్బతీసే నిర్ణయమని అన్నారు.జనాభా పెరుగుతున్న దృష్ట్యా,ఈ రహదారి భవిష్యత్తులో గ్రామానికి కీలకంగా మారే అవకాశం ఉందని,అందుకే ప్రణాళికా బద్ధంగా విస్తృతంగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో ఇంకా రహదారి సౌకర్యం లేని అనేక ప్రాంతాలు ఉన్నాయని ముఖ్యంగా ఎస్సీ కాలనీలో అక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ,ఆ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు.కొంత మంది వ్యక్తులు ప్రజా వ్యతిరేక కార్యక్రమాల్లో మంత్రి పేరు వాడుకుని ఆయనను బదనాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని,ఇటువంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,ప్రజల ప్రయోజనాలను పక్కనబెట్టి తీసుకునే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ దేవ రామస్వామి,మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, ఒర్రె సదయ్య,వార్డు సభ్యులు గోనె రాము,కాటా రాజేందర్, వేముల వెంకటేశ్వర్లు,అనవేన మొగిలి,బూడిద రాజేందర్, రోడ్డ సంపత్,యూత్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల మల్లేష్ గౌడ్,సురం లక్ష్మణ్, పడాల ప్రసాద్ పాల్గొన్నారు

# అరైవ్ అలైవ్ ఫేజ్-03"లో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం

- ఎస్ ఐ మల్లేశం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి** పెద్దపల్లి జిల్లా కేంద్రములో రూరల్ ఎస్ ఐ మల్లేశం ఆధ్వర్యములో జరిగిన దానిపై మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం అరైవ్ - అలైవ్ ఫేజ్-03" కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని రాంపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడం జరిగింది.ఈ కార్యక్రమానికి డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు గ్రామానికి విచ్చేసి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించగా, 5 మందిని కటారాక్ట్ శస్త్రచికిత్స కోసం రిఫర్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సీట్ బెల్ట్, హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రత పై, ట్రాఫిక్ నియమాల పాటింపు గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు సురక్షిత ప్రయాణంపై సూచనలు చేశారు.

# కొండేక్కిన కోడి..దిగోచ్చింది...

- వంద రూపాయలు తగ్గిన చికెన్ రేటు.
- కిలో 270 కి..బ్రాయిలర్ చికెన్.
- యాదాద్రి భువనగిరి జిల్లా చికెన్ సెంటర్ల అధ్యక్షుడు షేక్ మీరా చౌదరి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 29**ఈ మధ్యకాలంలో పౌల్ట్రీ కోడి మాంసం రేటు గణనీయంగా పెరగడంతో చికెన్ ప్రియులకు ఇది పెద్ద ఇబ్బందిగానే మారింది. అంతగా కొండేక్కిన కోడి రేటును చూసి అయ్యో అంటూ తినకుండా మాను కున్న రోజులు ఉన్నాయి. ఇక ఇప్పుడిప్పుడే కొండేక్కిన కోడి రేటు మాత్రం మెల్లగా దిగి వస్తుంది. ప్రస్తుతం చికెన్ రేటు మార్కెట్లో 270 కిలోగా అమ్మకాలు జరుగుతున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా చికెన్ సెంటర్ ల అధ్యక్షుడు షేక్ మీరా చౌదరి అన్నారు.

ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు..కోళ్ల పెంపకం,లభ్యతను బట్టి ధరలు...

చికెన్ లవర్స్ కు ఇది నిజంగా గుడ్ న్యూసే. గతవారం భారీగా పెరిగిన చికెన్ ధరలు.. ఈ వారం అమాంతం తగ్గి పోయాయి. మార్చి నెల ఆరంభంలో కిలో చికెన్ ధర రూ.360 , రూ.400 పలికింది. వేసవి ఉష్ణోగ్రతలు పెరగడం తో కోళ్లు చనిపోవడం , వాటి దాణా ఖర్చులు పెరగడంతో కోళ్ల ఫారమ్ల యజమానులు ధరలను పెంచారు. ఇదే సమయంలో పెళ్లిళ్లు , ఇతర శు భకార్యాలు కూడా ఉండటంతో చికెన్ కు గిరాకీ ఏర్పడింది. వెరసి స్కిన్ లెస్ , నార్మల్ చికెన్ ధర కూడా ఆల్ టైమ్ రికార్డుకు చేరింది. గతవారం కేజీ చికెన్ ధర ఏకంగా రూ. 400కు చేరడంతో..చికెన్ ప్రియులంతా సీ ఫుడ్ వైపు మళ్లారు. వారంరోజుల తర్వాత కిలో చికెన్ రేటు ఏకంగా రూ. 100 వరకూ తగ్గింది. హైదరాబాద్ లో నేడు స్కిన్ లెస్ చికెన్ కేజీ ధర రూ. 270గా ఉండగా..ఇటు హైదరాబాద్ అటు వరంగల్ లోనూ అదే ధర కొన సాగుతోంది. ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు , కోళ్ల పెంపకం , లభ్యతను బట్టి ధరలు మారుతుంటాయని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న చికెన్ వ్యాపారస్తులు తెలిపారు.

# ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాయికల్:మార్చి 29 (ప్రజావాణి):**రాయికల్ పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ లోని తెలుగుదేశం పార్టీ జెండా వద్ద టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టిడిపి కార్యకర్తలు,అభిమానులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఎగరవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ సోమనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం,అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని, "సమాజమే దేవాలయం----ప్రజలే దేవుళ్ళు"అని నినదించిన విశ్వవిఖ్యాత,నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు అని,ఆయన స్ఫూర్తితో తరతరాల తెలుగువారి ఆకాంక్షలకు ప్రతిరూపమన్నారు.టిడిపి ఆవిర్భావ దినోత్సవం అంటే తెలుగువారి ఇంటి పండగ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోర గణేష్,మహమ్మద్ సాయాబు హుస్సేన్,బొల్లారపు రాజేశం,కల్లెడ రాజరెడ్డి,ఎండి మునీర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల అరెస్ట్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మార్చి 29:**గత కొన్ని సమాచ్చారాలుగా ఆశా వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్నారు వారి కి ఉన్న సమస్యలపై రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు సీఎం ను కలవడానికి వెళ్ళినందుకు లాటిచార్జీ చేసి అరెస్టులు చేసినారు ముందుగా పర్మిషన్ ఇస్తూ ఎక్కడ దొరికిన వారిని అక్కడ అరెస్టు చేస్తూ బి పి షుగర్లు ఉన్నాయని చేప్పిన వినకుండా లాటిలతో కొట్టుకుంటూ ఈడ్చుకంటూ అరెస్టు చేశారు ఆశా వర్కర్ రావుల సంతోష రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ మేము ముందే సీఎం ను కలవడానికి పరిమిషన్ తీసుకున్నామని పర్మిషన్ ఇచ్చినట్టే ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు హైదరాబాద్ కు బయలుదేరి న సమయంలో ఎక్కడి వాళ్ళు ను అక్కడనే కొట్టుకుంటూ అరెస్టు చేశారు ప్రభుత్వం ఇచ్చిన ప్రకారమే మాకు 18 వేల వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని చనిపోయిన వారికి దాన సంస్కారులకు 25 వేల రూపాయలు ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని ఎక్కడై తే ఖాళీ ఉన్న ఏరియాలో అక్కడ ఆశ వర్కర్లు ఫిలప్ చేయాలని మాకు పని భారం తగ్గించాలని మేము ఈ ఉద్యోగం చేయబట్టి ఏలాంటి ఫంక్షన్లకు పోదాం అన్నా వెళ్లడం లేదు పని ఒత్తిడి వలన చనిపోతున్నారని కరోనా సమయంలో మేము చేసిన సేవలు ఎవ్వరూ చేయలేదని కనీసం కనికరం లేదని న్యాయమైన కోరికలు అడిగినందుకు అరెస్టు చేశారణి ప్రభుత్వం ఒప్పుకున్నా ప్రకారమే మాకు న్యాయం చేయాలనీ ఇలాంటి దారుణానికి ఒడిగట్టడం సరి కాదని దెబ్బలు తిన్న ఆశ వర్కర్లు ప్రస్తుతం హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని ఆశ వర్కర్లు అందరూ కన్నీరు మున్నేరుగా విలపించారు పిలిచి తన్నించుకోవడం అంటే ఇదేనేమో రమ్మన్నారు తరిమికొట్టారు మేము గొంతమ్మ కోరికలు అడగలేదు మీరు ఇచ్చిన ప్రకారమే మాకు న్యాయం చేయాలని అడిగినందుకు ఇంత దారుణమ్ చేయడం సరికాదని ఇందులో ఆశలకు ఏదైనా అయితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాట్లాడారు ఈ కార్యక్రమము లో రాష్ట్ర వ్యాప్తంగా 10 000 వెళ్ల మంది పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి....

- సర్పంచ్ నాగనాథ్..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 29** ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని సర్పంచ్ నాగనాథ్ అన్నారు.. శనివారం రోజున మండలంలోని కంతాలి గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు... ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... ఎండలు పెరగడంతో ఉదయం తొందరగా పనులకు రావాలని, ఎండ పూట పనులు చేయొద్దని తెలిపారు. నిబంధనల ప్రకారం పని చేసిన వారికి పని మొత్తానికి కూలి డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఫీల్డ్ అసిస్టెంట్ నాగరావుకు పలు చూసినారు చేశారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు...

# జుక్కల్ లో టై బజార్ వేలం పాట

- సర్పంచ్ సావిత్రి -సాయ గౌడ్ అధ్వరంలో



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 29:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల మేజర్ గ్రామపంచాయతీ జిపి పార్లమెంట్ గ్రామాలకు శనివారం తై బజార్ వేలంపాట సర్పంచ్ సావిత్రి- సాయా గౌడ్ ఆధ్వర్యంలో గాంధీచౌక్ వద్ద పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.. ఈ సందర్భంగా వారంతపు సంతను రూ.. 3 లక్షల 25 వేలకు జావేద్ దక్కించుకున్నాడు.. అదేవిధంగా రోజువారి సంతను గాజు గౌడ్ రూ..ట1ఊ ఒక్క లక్ష 62 వేల వేలం పాటలో దక్కించుకున్నాడు.. వేలం పాటలో దక్కించుకున్న వారు నియమ నిబంధనల ప్రకారం డిపాజిట్లు, గ్రామపంచాయతీ కట్టాల్సిన రూపాయలను 9 కిస్తులుగా మార్చ్, డిసెంబర్ 25 వరకు కట్టాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# హిందూ సమ్మేళనం గో పూజ సంరక్షణ కార్యక్రమానికి ఆహ్వానం



**రాయికల్:మార్చి 29 (ప్రజావాణి):**రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో మంగళవారం హిందూ ధార్మిక సమ్మేళనం వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక మహోత్సవం,గో పుజా సంరక్షణ కార్యక్రమాలను శ్రీ రామాలయం ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు హనుమాన్ దీక్ష స్వాములు తెలిపారు. గ్రామంలోని పుర వీధుల గుండా డీజే చప్పుళ్లతో బైక్ ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు తెలిపారు.అనంతరం భూపతిపూర్, కొత్తపేట,మూటపెల్లి, ఒడ్డెం కాలనీ గ్రామాల్లో హనుమాన్ దీక్షస్వాములను,ఆయా గ్రామాల ప్రజలను ఆహ్వానించారు. కార్యక్రమంలో మొదటగా సామూహిక భజన కార్యక్రమాలు, హాజరైన భక్తులచే గోపూజ సంరక్షణ కార్యక్రమం అనంతరం శ్రీ హనుమాన్ చాలీచా పారాయణం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనుగ్రహ భాషణం శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి,శ్రీ సత్యానంద ఆశ్రమం,ముఖ్యవక్త గోల్కొండ నాగరాజు,ఆర్.ఎస్.ఎస్ జగిత్యాల జిల్లా కార్యవహ ప్రముఖ్ హాజరవుతారని తెలిపారు.రామాజీపేట, వివిధ గ్రామాల ప్రజలు, హనుమాన్ దీక్ష స్వాములు,హిందూ బంధువులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మహిళలు మంగహారతులతో రావాలని, గ్రామస్తులు,భక్తులు,తమ వాకిళ్లలో కల్లాపి చల్లుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షుడు అయిలేని రాజరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లారెడ్డి, కోశాధికారి దుగ్యాల రామపతిరావు,ఖండ కార్యవహ వేల్పుల స్వామియాదవ్,అంబల్ల శివ,హనుమాన్ దీక్ష గురు స్వాములు ఇద్దశీ తిరుపతి రెడ్డి, పల్లికొండ రవి కిరణ్,అనుమల్ల సత్యనారాయణ,నవీన్, కుందూరి రేవంత్, కమలాకర్,గుజ్జుల కిరణ్ రెడ్డి,ప్రవీణ్,నాగరాజు రాజేందర్,గణేష్,శేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాదేవ్ ట బర్సీ ఊ జయంతి పండుగ సందర్భంగా కుస్తీ పోటీలు, అన్నదాన కార్యక్రమం..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి... మార్చ్ 29:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల మహాదేవుడు ట బర్సీ ఊ పండుగ సందర్భంగా ఆదివారం రోజున రాత్రి మహా పరమ శివుని ఆలయంలో భజన భక్తి పాటలు నిర్వహిస్తామని, అలాగే ఉదయం సోమవారం రోజున మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అలాగే పెద్ద ఎత్తున కుస్తీ పట్టేందుకు మల్ల యోధులు తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి మల్ల యోధులు కుస్తీ పట్టేందుకు తరలిరావాలని, గ్రామ సర్పంచ్ సావిత్రి- సాయ గౌడ్ కోరారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడడం జరిగింది.. అలాగే కుస్తీ పోటీలో గెలుపు పొందిన వారికి నగదు రూపంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు.. మొదటి కుస్తీ ట 100 ఊవందరూపాయల ప్రారంభిస్తామని, చివరి కుస్తీ ట 21000 ఊ ఇరవై ఒకటి వేల రూపాయలు అందజేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడడం జరిగింది..గ్రామ పెద్దలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు..

# అరుణాచలం రైస్ మిల్లులో ఓరి పొట్టు కింద పడి మహిళమృతి...?

- నిబంధనలు పాటించకపోవడమే ఘటనకు కారణమా...?







**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి** మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామంలో అరుణాచలం ఫుడ్ రైస్ మిల్లు పనిచేసే కార్మికురాలు పప్పుల కళ్యాణి (36) ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. వివరాల్లోకి వెళితే జక్కపల్లి నుండి రోజువారీగా రైస్ మిల్లులోకి కూలీగా పనికి వెళ్ళి పొట్ట ను పై నుండి తోక్కుతు జారి కింద పడడంతో పొట్టు మొత్తం ఆమెపై పడి ఊపిరాడక చనిపోయినట్టు స్థానికులు తెలిపారు.

కార్మికుల భద్రత పాటించని యజమాన్యం...?

కార్మికులకు భద్రత పొట్టు వల్ల వచ్చే సూక్ష్మమైన దుమ్ము ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా ఆరోగ్య సమస్యలు పాటించాలని రక్షణ కవచాలు పని చేసే కార్మికులకు నాణ్యమైన మాస్కులు ఎన్ 95 గ్లౌజులు, మరియు కళ్ళద్దాలు తప్పనిసరిగా ఇవ్వాలి అలాంటి ఏ నిబంధనలు పాటించకపోవడమే ఇలాంటి ఘటనలు జరుగుతాయని ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు వెంటిలేషన్ మిల్లు లోపల గాలి వెళ్లేలా యాజమాన్యం చూడాలని ఇప్పటికైనా కార్మికులు భద్రతను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం తగు చర్యలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఆ సమస్యతో బాధపడుతున్నా

తెలుగు చిత్ర పరిశ్రమలో వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ నటుడిగా తనదైన ముద్ర వేశాడు అడివి శేష్. ఇప్పటివరకు 'క్షణం', 'గూఢచారి', 'మేజర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్లతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుని ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. తెరపై ఎంతో ఆత్మవిశ్వాసంతో, ధైర్యవంతుడైన పాత్రల్లో కనిపించే ఈ హీరో, నిజ జీవితంలో తాను ఎదుర్కొంటున్న ఒక పెద్ద సమస్య గురించి తాజాగా రివీల్ చేశారు. తాను గత కొంతకాలంగా 'తీవ్రమైన ఆందోళన' (ావజవతీవ ాాఅఇఅవ్ఎ) సమస్యతో పోరాడుతున్నట్లు ఆయన బహిరంగంగా వెల్లడించారు.సాధారణంగా గ్లామర్ ప్రపంచంలో ఉండే సెలబ్రిటీలు తమ వ్యక్తిగత సమస్యలను, ముఖ్యంగా మానసిక ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను బయటపెట్టడానికి వెనకాడుతుంటారు. కానీ, అడివి శేష్ అత్యంత ధైర్యంగా తన పరిస్థితిని వివరించారు. ఈ యాంగ్జైటీ సమస్య తన రోజువారీ జీవితంపై, ముఖ్యంగా వృత్తిపరమైన బాధ్యతలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఆయన పంచుకున్నారు. ఒత్తిడి పెరిగినప్పుడు కలిగే ఆందోళన వల్ల కొన్నిసార్లు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతాయని, దీని నుంచి బయటపడటం ఒక నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు." నాకు తీవ్రమైన యాంగ్జయిటీ సమస్య ఉంది. ఉదయాన్నే షూటింగ్ మొదలయ్యే ముందు చాలా భయంగా ఉంటుంది. ఆ సమయం నాకు చాలా గందరగోళంగా గడుస్తుంది. దీని నుంచి బయటపడటానికి అరోమాథెరపీ, కళ్లపై ఐస్ పెట్టుకోవడం వంటి చిన్న చిన్న పనులు చేస్తుంటాను. ఇవి నాకు అలవాట్లుగా మారిపోయాయి" అని అన్నారు అడివి శేష్. ఏదైనా భావోద్వేగమైన సన్నివేశంలో నటించాల్సి వస్తే ముందు రోజు రాత్రి నుంచి తన ఎమోషన్స్ ఆ మూడ్ కు తగ్గట్లుగా మార్చుకుంటానని అన్నారు.మానసిక ఆరోగ్యం పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించడమే లక్ష్యంగా ఆయన ఈ విషయాన్ని పంచుకున్నారు. "మనం శారీరక ఆరోగ్యానికి ఇచ్చే ప్రాధాన్యతను మానసిక ఆరోగ్యానికి కూడా ఇవ్వాలి. ఏదైనా సమస్య ఉంటే దాని గురించి మాట్లాడటంలో తప్పు లేదు" అని అన్నారు.. ప్రస్తుతం ఆయన ఈ సమస్యను అధిగమించడానికి అవసరమైన చికిత్స, జీవనశైలి మార్పులను మారుస్తున్నట్లు తెలిపారు.



## అలాంటి హీరోను నా జీవితంలో చూడలేదు.

మెగాస్టార్ చిరంజీవి రచయిత తనికెళ్ల భరణి ఆయనతో తమ అనుబంధాన్ని, ప్రత్యేకమైన అనుభవాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. చిరంజీవి పేరులోని మాజిక్, మ్యూజిక్ గురించి మాట్లాడుతూ, ఆయన అసలు పేరు శివశంకర ప్రసాద్ అని గుర్తుచేశారు. సినీ పరిశ్రమకు వచ్చిన కొత్తలో తనకు ఒక కల వచ్చిందని, అందులో ఎవరో చిరంజీవి అని పిలిచినట్లు వినిపించిందని చిరంజీవి తనతో చెప్పినట్లు భరణి వివరించారు. ఆంజనేయ స్వామి భక్తుడైన చిరంజీవి, చిరంజీవులు జాబితాలో ఆంజనేయ స్వామి కూడా ఉండటంతో ఆ పేరు తన తల్లికి చెప్పగా, ఆమె బాగుందని చెప్పారని తెలిపారు. చిరంజీవి అంటే శాశ్వతత్వం అని, అందుకే ఆ పేరుకు ఉన్న ప్రత్యేకత చిరంజీవికి ఉందని భరణి పేర్కొన్నారు. ఈ కారణంగానే ఆయనతో ఇంటర్వ్యూ చేయడానికి చాలా ఇష్టంగా అంగీకరించానని భరణి వెల్లడించారు.చిరంజీవితో తన మొదటి సినిమా అనుభవాన్ని తనికెళ్ల భరణి వివరించారు. అది జగదేక వీరుడు అతిలోక సుందరి చిత్రం. ఊటీలో షూటింగ్ జరుగుతుండగా, తనికెళ్ల భరణికి ఫోన్ వచ్చిందని, ప్రత్యేకమైన గెటప్ అవసరం లేదని, తన సాధారణ లాల్చీ, జీన్స్ ప్యాంట్లోనే షూటింగ్‌కు రావాలని చెప్పారని గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాలో ఒక ఫైట్ సీన్ తనకిందని, అందులో చిరంజీవిని తాను హాకీ స్టిక్‌తో కొట్టాలని దర్శకుడు కోరారని తలో చిరంజీవికి తెలియకపోయినా, ఏ టైమింగ్‌కు ఎలా నటించాలో ఆయనకు తెలిసిన అద్భుతమైన నటుడని భరణి ప్రశంసించారు. ఆ సినిమామ్‌లో ఖాతా ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా పవన్ తో దిగిన ఒక క్యూట్ ఫొటోను షేర్ చేసిన అన్నా లెజినోవా.. 'చాలా కాలం నుంచి ఇన్ స్టాగ్రామ్ లోకి అడుగుపెట్టాలని చూస్తున్నాను. అందుకు ఇదే సరైన సమయం అనిపించింది. మెగాస్టార్ చిరంజీవి గారి ఆశీస్సులతో , పవన్ కల్యాణ్ సపోర్టు తో మీ ముందుకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది' అని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇన్ లోకి ఎంట్రీ ఇచ్చిన వెంటనే ఆమె తన కుటుంబ సభ్యులతో పాటు, ఇతర సెలబ్రిటీలను కూడా అనుసరించింది. అందులో సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రత శిరోద్కర్ , సమంత, అలియా భట్ తదితర స్టార్స్ కూడా ఉన్నారు. ఇక పవన్ కల్యాణ్ కూడా తన భార్యకు స్వాగతం చెబుతూ ఇన్ స్టా గ్రామ్ లో ఒక పోస్ట్ పెట్టాడు.. 'అన్నా లెజినోవా' కి మనస్ఫూర్తిగా ఇన్ స్టాగ్రామ్ లోకి స్వాగతం పలుకుతున్నాను. ఈ స్పేస్ లోకి వచ్చినందుకు మీకు ఆల్ ది బెస్ట్. రాబోయే రోజుల్లో నీ విలువైన ఆలోచనలను ఈ స్పేస్ ద్వారా ఎలా పంచుకోబోతున్నావో తెలుసుకోవాలని నాకు కూడా కుతూహలంగా ఉంది' అని రాసుకొచ్చారు పవన్ కల్యాణ్.కాగా అన్నా లెజినోవా షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. ఆమె అలా ఇన్ స్టా గ్రామ్ ఖాతా ఓపెన్ చేసిందో లేదు కానీ ఫాలోవర్ల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. ఇప్పటివరకు సుమారు 157ఖ (ఒక లక్ష 57 వేల మంది) అన్నా లెజినోవాను ఫాలో అవుతున్నారు.

## మొన్నటిదాక తోపు సింగర్.. ఇప్పుడు స్పెషల్ పాటతో గ్లామర్ బీభత్సం.




మొన్నటి వరకు ఆమె ఫేమస్ సింగర్. అలాగే అందంలో హీరోయిన్లకు మించిపోయిన ముద్దుగుమ్మ. అనిరుధ్‌తో పలు పాటలు పాడిన ఈ గ్లామరస్ సింగర్. ఇప్పుడు స్పెషల్ సాంగ్‌లో నటించింది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న 'డకాయిట్' కోసం తొలిసారి కాలు కదిపింది. చిచ్చుబుడ్డి అంటూ సాగే ఈ పాటని లెక్క ప్రకారం ఈ సాయంత్రమే రిలీజ్ చేయాలి.

అడివి శేష్, శృతి హాసన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'డకోయిట్' ). ఈ సినిమా ప్రకటించినప్పటి నుండి ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో టాలీవుడ్ హీరోయిన్ నటించింది. అడివి శేష్, శృతి హాసన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'డకోయిట్' . ఈ సినిమా ప్రకటించినప్పటి నుండి ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో టాలీవుడ్ హీరోయిన్ నటించింది.ఆమె మరెవరో కాదు జోనితా గాంధీ. ఇప్పటివరకు తెలుగు చిత్రపరిశ్రమలో తన మధురమైన గొంతుతో, దక్షిణాది, ఉత్తరాదిలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ముఖ్యంగా 'అరబిక్ కుత్తు' (పుష్ప), 'మల్లీశ్వరి' వంటి సూపర్ హిట్ పాటలతో ఆమె పాపులారిటీ అమాంతం పెరిగిపోయింది.

ఆమె మరెవరో కాదు జోనితా గాంధీ. ఇప్పటివరకు తెలుగు చిత్రపరిశ్రమలో తన మధురమైన గొంతుతో, దక్షిణాది, ఉత్తరాదిలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ముఖ్యంగా 'అరబిక్ కుత్తు' (పుష్ప), 'మల్లీశ్వరి' వంటి సూపర్ హిట్ పాటలతో ఆమె పాపులారిటీ అమాంతం పెరిగిపోయింది. అయితే, కేవలం గాయనిగానే కాకుండా, ఇప్పుడు ఆమె తనలోని డ్యాన్సింగ్ టాలెంట్‌ను కూడా చూపించబోతోంది. 'డెకాయిట్' సినిమాలో రాబోయే ఈ మాస్ సాంగ్‌లో జోనితా స్టెప్పులు వేయనున్నట్లు సమాచాం. ఈ సినిమాను షానెల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇది ఒక రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.అయితే, కేవలం గాయనిగానే కాకుండా, ఇప్పుడు ఆమె తనలోని డ్యాన్సింగ్ టాలెంట్‌ను కూడా చూపించబోతోంది. 'డెకాయిట్' సినిమాలో రాబోయే ఈ మాస్ సాంగ్‌లో జోనితా స్టెప్పులు వేయనున్నట్లు సమాచారం. ఈ సినిమాను షానెల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇది ఒక రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.అడివి శేష్ ఈ సినిమాలో చాలా పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుండగా, శృతి హాసన్ ఆయనకు జోడీగా నటిస్తోంది. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీలో కూడా ఒకేసారి చిత్రీకరిస్తున్నారు. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు.అడివి శేష్ ఈ సినిమాలో చాలా పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుండగా, శృతి హాసన్ ఆయనకు జోడీగా నటిస్తోంది. ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీలో కూడా ఒకేసారి చిత్రీకరిస్తున్నారు. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు.సాధారణంగా సినిమాల్లో స్టార్ హీరోయిన్లు లేదా స్పెషల్ సాంగ్ ఆర్టిస్టులు ప్రత్యేక గీతాల్లో నటిస్తుంటారు. కానీ, ఒక పాపులర్ సింగర్ ఇలాంటి సాంగ్‌లో నటించడం విశేషం. ఈ పాట సినిమా కథా గమనంలో చాలా కీలకంగా ఉంటుందని, జోనితా గ్లామర్, డ్యాన్స్ ఈ సాంగ్‌కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ భావిస్తోంది.

సాధారణంగా సినిమాల్లో స్టార్ హీరోయిన్లు లేదా స్పెషల్ సాంగ్ ఆర్టిస్టులు ప్రత్యేక గీతాల్లో నటిస్తుంటారు. కానీ, ఒక పాపులర్ సింగర్ ఇలాంటి సాంగ్‌లో నటించడం విశేషం. ఈ పాట సినిమా కథా గమనంలో చాలా కీలకంగా ఉంటుందని, జోనితా గ్లామర్, డ్యాన్స్ ఈ సాంగ్‌కు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ భావిస్తోంది.





## ముక్కుకు సర్జరీపై క్లారిటీ ఇచ్చిన నటి అలయ

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల లుక్స్ మీద సోషల్ మీడియాలో చర్చలు జరగడం సర్వసాధారణం. తాజాగా యువ నటి అలయ ఎఫ్ ఇలాంటి ఒక ఆసక్తికరమైన చర్చకు కేంద్రబిందువుగా మారారు. ముంబైలో జరిగిన 'లాక్మే ఫ్యాషన్ వీక్'లో ఆమె ర్యాంప్ వాక్ చేసిన వీడియో వైరల్ కావడంతో, ఆమె ముక్కు మరియు పెదవులకు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారంటూ నెటిజన్లు కామెంట్స్ చేయడం మొదలుపెట్టారు. ఈ వార్తలపై అలయ ఎఫ్ తనదైన శైలిలో స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు.తను ఎలాంటి సర్జరీ చేయించుకోలేదని అలయ స్పష్టం చేశారు. "నా కామెంట్స్ సెక్షన్ లో చాలా మంది నేను సర్జరీ చేయించుకున్నానని అనుకుంటున్నారు. కానీ నేను మీకు ప్రామిస్ చేస్తున్నాను, నేను ఏమీ చేయించుకోలేదు. ఒకవేళ చేయించుకుంటే ఆ విషయాన్ని నేనే మీకు గర్వంగా చెప్పేదాన్ని. నేను ఇలాంటి విషయాలను దాచుకునే రకం కాదు" అని ఆమె పేర్కొన్నారు. ముఖంలో కనిపిస్తున్న మార్పుకు సరైన లైటింగ్, ముఖానికి మసాజ్ చేసుకోవడం, సరిపడా నీరు తాగడం, మంచి అలవాట్లు కారణం కావొచ్చు కానీ సర్జరీ కాదని ఆమె వివరించారు.గతంలో ముక్కు సర్జరీఅయితే, గతంలో ఒక టాక్ షోలో పాల్గొన్నప్పుడు ప్లాస్టిక్ సర్జరీ ఆలోచన గురించి అలయ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన ముక్కుకు ఎడమ వైపున ఒక చిన్న 'బంప్' (చిన్న గడ్డ లాంటి ఉబ్బెత్తు) ఉందని, దానిని సరి చేయించుకోవాలని ఒకప్పుడు అనుకున్నట్లు ఆమె అంగీకరించారు. కానీ అది చాలా చిన్న విషయమని, చాలా మందికి అది అసలు కనిపించదని గ్రహించిన తర్వాత సర్జరీ ఆలోచనను విరమించుకున్నారు. "అది చాలా చిన్న విషయం, దాని కోసం సర్జరీ చేయించుకోవడం అనవసరం" అని ఆమె అప్పట్లో తేల్చి చెప్పారు.నేటి కాలంలో సెలబ్రిటీల సహజమైన అందం కంటే సర్జరీల మీదే ఎక్కువ చర్చ జరుగుతోంది. అలయ ఎఫ్ ఇచ్చిన ఈ వివరణతో ఆమె అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. టెక్నాలజీ మరియు మేకప్ మాయాజాలం వల్ల ముఖం ఎలా మారినా, అది సహజమైన అందమే అని ఆమె నిరూపించారు. నిజాయితీగా స్పందించిన అలయ తీరును పలువురు నెటిజన్లు మెచ్చుకుంటున్నారు.

## మనోడు గోల్డెన్ స్పూన్.





కమెడియన్ సుదర్శన్ తన పుట్టిన గడ్డ నెల్లూరుతో తనకున్న అనుబంధాన్ని, కుటుంబ సభ్యులతో ఉన్న ఆనంద క్షణాలను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. నెల్లూరుకు సంబంధించిన వివరాలను, అక్కడి ప్రజల తెలివితేటలను, సినీ పరిశ్రమకు సంబంధించిన విశేషాలను ఆయన వెల్లడించారు. ప్రతి సంక్రాంతి, వినాయక చవితి పండుగలకు తప్పకుండా నెల్లూరులోని తన స్వగ్రామానికి వెళ్తానని సుదర్శన్ తెలిపారు. పని ఉంటే తానూ స్వయంగా వెళ్తానని, లేదంటే కుటుంబ సభ్యులు తనను సందర్శించడానికి వస్తుంటారని పేర్కొన్నారు. తాను నెల్లూరు వెళ్లినప్పుడు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానికులు ఎంతో ఆనందిస్తారని, తన గురించి గర్వంగా చెప్పుకుంటారని సుదర్శన్ చెప్పారు. నెల్లూరు గురించి మాట్లాడుతూ, అది పూర్తి పల్లెటూరు కాదని, నెల్లూరు పట్టణానికి మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తకాలువ అనే అర్బన్ ప్రాంతమని వివరించారు. తెలుగు సినీ పరిశ్రమలో నెల్లూరు నుంచి చాలా తక్కువ మంది నటులు ఉన్నారని.. తాను, ఆర్.పి మాత్రమే ప్రముఖంగా ఉన్నామని తెలిపారు. ప్రముఖ దివంగత నటుడు రమణారెడ్డి కూడా నెల్లూరు వాసేనని, ఆయన విగ్రహం తమ ప్రాంతంలో ఉందని గుర్తు చేసుకున్నారు. నెల్లూరు వాసులు చాలా తెలివైన వారని, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఏదో ఒక వ్యాపారం చేసుకుంటారని సుదర్శన్ పేర్కొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com